# షాడో ఇన్ హైదరాబాద్



MVS PUBLICATIONS

మధుబాబు

# షాడో ఇన్ హైద్రాబాద్!

"వన్...టు...త్రీ... ఫోర్; వన్ ....టు....త్రీ... ఫోర్, వన్ ....టు....త్రీ" రిథం తప్పకుండా వుచ్చరిస్తూ; అంకెలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నది బిందు.

అక్కడికి కొద్ది దూరంలోనే వున్న కుషన్ ఛైర్‌లో కూర్చుని ఫిలిం ఫేర్ తిరగేస్తున్నాడు షాడో.

"వన్ ... టూ ....వన్ ....టూ" బిందు అడుగులు లెక్క తప్పాయి. మోకాలు మెలికపడటంతో బోర్లా పడింది.

అప్పటికీ తలఎత్తి చూడలేదు షాడో.

ఉక్రోషంతో లేచి గబగబా అడుగులు వేస్తూ అతన్ని సమీపించింది బిందు. చేతిలోవున్న మాగజైన్‌ని విసురుగా వూడలాక్కున్నది.

కుర్చీ పక్కనేవున్న టీపాయ్‌మీది పనామా పాకెట్ అందుకున్నాడు షాడో. "చూడు బిందూ, కరాటే నేర్చు కునేవారు ముఖ్యంగా అలవరుచుకోవలసింది - సహనం.

ఓపిక, పట్టుదల లేకపోతే నువ్వు వంద సంవత్సరాలు ప్రాక్టీస్ చేసినా ఆ విద్య నీకు వంట బట్టదు."

నడుముమీద చేతులు వుంచుకుని సీరియస్‌గా చూసింది బిందు. "అంటే నీ ఉద్దేశ్యం? నాకు సహనం లేదనేగా?"

సిగిరెట్ వెలిగించుకుని అగ్గిపుల్లను మధ్యకు విరిచి గదిమూలకు విసిరాడు షాడో.

"కనపడుతూనే వుంది. అడుగు వేయటం చేతకాక బోర్లాపడటం, పడ్డాననే వుక్రోషంతో నా మీదికి దండెత్తటం ....ఇవన్నీ సహనానికి మంచి ఉదాహరణలు."

బిందు వదనం కోపంతో మందార పుష్పంలా తయారయింది. పళ్ళు బిగించి షాడో చేయి పట్టుకొని బలంగా ముందుకు గుంజింది. మోకాళ్ళకు కాళ్ళు అడ్డంపెట్టి జూడో విధానాన్ని వుపయోగిస్తూ భుజంమీది నుంచి ఎత్తి అవతలకు విసిరింది.

పల్టీలు కొడుతూ గది మూలకువెళ్ళి, కింద పడ్డాడు షాడో. నోట్లోవున్న సిగిరెట్ ఎగిరి అవతల పడిపోయింది. పాంటుకు అంటిన దుమ్ము దులుపుకుంటూ లేచి నిలబడ్డాడు.

"వద్దు వద్దన్నకొద్దీ... నీకు 'జూడో' నేర్పటం తప్పని యిప్పుడు అనిపిస్తోంది. రేపటినుంచి కరాటే క్లాసులు మూసేస్తున్నాం. నీకు కోపం వచ్చినప్పుడల్లా నీ చేతి దెబ్బలు తినే ఓపిక నాకు లేదు" అన్నాడు ద్వారంవైపు అడుగులు వేస్తూ.

బిందు కోపం మటుమాయం అయిపోయింది. చటుక్కున అడ్డువెళ్ళి, "రాజూ, ఈ ఒక్కసారికి క్షమించు.... ప్లీజ్....ప్లీజ్...." అన్నది గడ్డం పట్టుకుంటూ.



ఆమె భుజాలచుట్టూ చేతులుచుట్టి దగ్గిరికి లాక్కున్నాడు షాడో. తలవంచి ముఖంమీదికి వంగాడు.

ట్రింగ్ ట్రింగ్ మని మ్రోతలుచేస్తూ వారి ఏకాంతానికి అడ్డువచ్చింది గదిలోవున్న టెలీఫోన్.

గట్టిగా నిట్టూర్చి షాడో చేతులను వదిలించుకుంది బిందు. రిసీవర్ అందుకుని "హల్లో" అన్నది.

"ఏమ్మా బిందూ....రాజు వున్నాడా?"

ఆశ్చర్యంతో కనుబొమ్మలు పైకి ఎత్తి షాడో వంక చూసింది బిందు. ఆ రోజు ఆదివారం. కులకర్ణిగారు పన్నెండు గంటలదాకా ఆఫీసుకు వెళ్ళరు. ఆయన ఇంటి దగ్గర్నించి సామాన్యంగా ఫోన్ చేయరు.

"చూడు బిందూ, రాజు యీ రోజు పేపరు చూశాడేమో కనుక్కో!" అవతలివైపు నుంచి హెచ్చరించారు కులకర్ణి.

గబగబా అవతలి గదిలోకి పరుగుదీశాడు షాడో. నీట్‌గా టేబిల్‌మీద మడతలు పెట్టివున్నాయి ఆ రోజు వార్తా పత్రికలు.

టైమ్స్ ఆఫ్ ఇండియా తీసి మొదటిపేజీ చూశాడు. ఏమీ వింత కనిపించలేదు. రెండవ పేజీ ...మామూలు వార్తలే. మూడవ పేజీ....అన్నీ కమర్షియల్ ఎడ్వర్‌టైజ్‌మెంట్స్. నాలుగవ పేజీ....షాడో కనుబొమ్మలు ముడిపడ్డాయి. అవతల కులకర్ణిగారు ఫోన్‌దగ్గిరే వున్నారన్న

విషయం కూడా మరిచిపోయి ఆ వార్తను చదవటం ప్రారంభించాడు.

"షాడో! షాడో!! షాడో!!!

దొంగతనాలు చేయటంలో సరిక్రొత్త రికార్డులను సృష్టించిన గజదొంగ షాడో! పోలీసులను, సి.ఐ.డి. లను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు త్రాగించిన మేధావి షాడో!! ఎటువంటి తాళాలనైనా అవలీలగా తెరిచి సొత్తును అపహరించటంలో అందెవేసిన చేయి షాడో!!!

గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ షాడో తెర చాటుకు వెళ్ళాడు. ప్రజలు గుండెలమీద చేతులు వేసుకొని హాయిగా నిద్రించగలిగారు. కాని షాడో మళ్ళీ రంగంలోకి దిగినట్లు వార్తలు వస్తున్నాయి. వంటరిగా దొంగతనాలు చేసే యీ షాడో, యీసారి పెద్ద ముఠాను సమకూర్చుకొని దేశాన్ని మొత్తం కొల్లగొట్టాలని పథకం వేస్తున్నట్లు మాకు అందినవార్తలు తెలుపుతున్నాయి. ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని షాడోని బంధించాలి. లేకపోతే ప్రమాదం తప్పదు—టైమ్స్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్ విలేఖరి."

సిగిరెట్ చివరికంటా కాలి, వ్రేళ్ళను చురుక్కు మనిపించటంతో వులిక్కిపడి పేపర్‌లోనుంచి తల ఎత్తాడు షాడో.

అవతలి గదిలోకివెళ్ళి బిందు చేతిలోనుంచి రిసీవర్‌ని అందుకున్నాడు. "రాజూ....ఏమని నిర్ణయించుకున్నావ్?" గంభీరంగా వినిపించింది కులకర్ణిగారి కంఠం.



"ప్రస్తుతం మనకు అర్జంట్ ఎసైన్‌మెంట్స్ ఏమీ లేవుగద సార్?" అడిగాడు షాడో.

"ఒక్క క్షణం ఆగు. కనుక్కొని చెప్తాను" అంటూ మరొక ఫోన్ డయల్‌చేసి సి. ఐ. బి. హెడ్ క్వార్టర్స్‌ని కంటాక్టు చేశారు కులకర్ణి.

ఇంటర్నల్ ఎఫైర్స్, ఫారిన్ ఎఫైర్స్ డిపార్ట్‌మెంట్లలో వున్న డ్యూటీ క్లర్కులు....కొత్తవిశేషాలేమీ లేవని తెలియ చేశారు.

"లేవు రాజూ....ఐ కెన్ గివ్ మాక్సిమమ్ ఫిఫ్టీన్ డేస్."

కాలెండర్ చూస్తూ రెండు క్షణాలు ఆలోచించాడు షాడో "ఆల్‌రైట్ సార్. నేను యీ రోజే బయలుదేరుతున్నాను" అని ఫోన్ పెట్టేశాడు.

గది బయటినుంచి బిందు కంఠం హడావుడిగా వినిపిస్తోంది "మాయా....నా సూట్‌కేస్ ఎక్కడ వుంది? ఆ లాండ్రీ జంటిల్మన్ బట్టలు అసలు యిస్తాడో యివ్వడో తెలుసుకురా....అమ్మా! ఫాదర్ ఎక్కడ? నేను హైద్రాబాద్ వెళుతున్నా....వారం పదిరోజులు అవుతుంది వచ్చేసరికి. అవును. రాజూ, నేనూ వెళుతున్నాం. ఫాదర్‌కి ఫోన్‌చేసి చెప్పు. నాకు టైం లేదు."

బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి నాలుగు జతల బట్టల్ని బ్రీఫ్ కేస్‌లో పెట్టుకొని తల ఎత్తేసరికి, చిన్న సూట్‌కేస్‌తో ఎదురుగా ప్రత్యక్షమయిన బిందును చూసి ఆశ్చర్యపోయాడు షాడో.

"మిస్టర్ షాడో....ఇది పర్సనల్ వ్యవహారం. ఆఫీసు

పని కాదు. నీ పర్సనల్ వ్యవహారాలు నేను లేకుండా సెటిల్ అవటానికి వీలులేదు," ఖండితంగా చెప్పింది.

వారించటానికి ప్రయత్నించాడు షాడో. కంఠశోష తప్ప ఫలితం లేకపోయింది. విధిలేక ఆమెను వెంటబెట్టుకుని ఢిల్లీ సెంట్రల్‌కి వచ్చాడు.

టికట్ కౌంటర్ దగ్గిరికి వెళ్ళేసరికి నవ్వుతూ ఎదురు వచ్చాడు శ్రీకర్.

"టిక్కట్లు తీసుకున్నాను. పద గురూ...." అంటూ చేయిపట్టుకొని ప్లాట్‌ఫారంమీదికి లాక్కువెళ్ళాడు.

హైద్రాబాద్ పోయే ఎక్స్‌ప్రెస్ రెడీగా నిలబడి వుంది' శ్రీకర్ వెనుక ఒక కంపార్ట్‌మెంటులో అడుగుపెట్టి.... ప్రశ్నలు వేయటానికి కూడా ఓపికలేక ఒక బెర్త్‌మీద కూలబడ్డాడు షాడో.

ఎదురుగాఉన్న బెర్త్‌మీద ముఖేష్, సి.ఐ.బి. సెక్యూరిటీ కాప్టన్ వాసు కూర్చుని కార్డ్స్ ఆడుతున్నారు.

"బాస్ మాకు పదిరోజులు లీవ్ ఇచ్చారు. సరదాగా హైద్రాబాద్ చూద్దామని బయలుదేరాం" వాసుదగ్గిర గెలుచుకున్న పది రూపాయల నోటును జేబులోకితోస్తూ అన్నాడు ముఖేష్

## 2

"గెట్ రెడీ! సికింద్రాబాద్ స్టేషన్ వచ్చేసింది" ద్వారం దగ్గిర నిలబడి బయటికి తొంగిచూస్తున్న శ్రీకర్ హెచ్చరించాడు.



బద్ధకంగా వళ్ళువిరుచుకుంటూ లేచాడు షాడో. దుప్పటి ముసుగుపెట్టి గాఢ నిద్రపోతున్న బిందును లేపాడు.

"పాడు స్టేషన్ అప్పుడే రావాలా? యింకోగంట ఆగి వస్తే దీని సొమ్మేం పోయిందీ?" అంటూ బెర్త్‌మీదినుంచి కిందికి దిగింది బిందు.

చెవులు చిల్లులు పడేలా కూతపెడుతూ స్టేషన్‌లో ఆగింది ట్రైన్. షాడో బృందం అంతా ప్లాట్‌ఫారంమీదికి చేరింది. సూట్‌కేసులు, ఎయిర్‌బేగ్‌లు భుజాలమీద వేసుకొని బయటికి వచ్చారు.

"రాణీ గంజి" టాక్సీలో కూర్చుంటూ డ్రయివర్‌కి అడ్రసు చెప్పాడు షాడో. పది నిముషాల తరువాత రాణీ గంజి బస్‌స్టాండ్ పక్కనేవున్న చిన్న సందులో ఆగింది టాక్సీ.

హారన్ విని బయటికి వచ్చిన ఒక వృద్ధురాలు, షాడోని చూడగానే ఆనందంతో నోట మాటరాక బొమ్మలా నిలబడి పోయింది.

"పిన్నీ, బాబాయి యింట్లో లేరా?" నవ్వుతూ ఆమె కాళ్ళకు నమస్కరించాడు షాడో.

అప్పటికి ఆమె తేరుకోగలిగింది. "జీతే రహో బేటా! వెయ్యి సంవత్సరాలు వర్ధిల్లు. ప్రొద్దునే నీ గురించి అనుకున్నాం. లోపలకు రండి. బజార్లో నిలబడటం ఏమిటి?" హడావుడిగా వారందర్నీ లోపలకు తీసుకుపోయింది.

ఒకరి తరువాత ఒకరుగా తనవారినందర్నీ పరిచయం చేశాడు షాడో.

బిందువంక సాభిప్రాయంగా చూసిందామె.

"కోడలుపిల్ల కావాలని అన్నావ్‌గదా... అందుకనివెంట బెట్టుకు వచ్చాను పిన్నీ" బిందును ఆమె ముందుకు తోస్తూ వివరించాడు షాడో.

బిందు బుగ్గలు పుణికి మెటికలు విరిచిందామె. బిందు ముఖం సిగ్గుతో ఎర్రగా కందిపోయింది. కోరగా చూసింది షాడో వైపు.

గోడలమీద వున్న ఫోటోలవంక చూడటం ప్రారంభించాడు షాడో. పాత్రసామాను ధనధనా మ్రోగిస్తూ వంట చేసిందా వృద్ధురాలు. అందరికీ భోజనాలు పెట్టింది. మంచాలు వాల్చి పక్కలు పరిచింది.

ముందున్న సమస్యలను మరిచి...గాఢనిద్రలో మునిగిపోయా రందరూ. పనామా వెలిగించుకొని లోపలి గదిలో పచార్లు చేస్తూ ఆలోచనల్లో మునిగిపోయాడు షాడో.

* * *

"రాజా బేటా! ఈరోజున యిలా నిర్విచారంగా బ్రతుకుతున్నానంటే అందుకు కారణం నువ్వు. నువ్వే మమ్మల్ని సాయం చేయమని అడగటం బాగోలేదు. ఏం చెయ్యాలో చెప్పు. ఐదు నిముషాల్లో పూర్తిచేసుకువస్తాను."

చిరునవ్వుతో అతనివంక చూశాడు షాడో. అరవై సంవత్సరాల వయస్సు వుంటుంది. ఆజానుబాహుడు! వయస్సు మీరినా దేహదారుఢ్యం యిసుమంతయినా తరగని బలశాలి.

సీతారామ్.... ఒకానొకప్పుడు పేరుపొందిన వస్తాదు.



కాలం కలిసిరాక దారుణమైన పేదరికంతో బాధపడుతున్నాడు. పెళ్ళికెదిగిన కూతురు.... సంసార నిర్వహణా బాధ్యత అతన్ని క్రుంగదీసి హాస్పిటల్ పాలు చేశాయి. షాడో దొంగగా జీవితం గడుపుతున్న రోజులవి. అనుకోకుండా సీతారామ్‌తో పరిచయం అయింది. ఆ క్షణంనుంచీ సీతారామ్ దారిద్ర్యం తొలిగిపోయింది. షాడో యిచ్చిన డబ్బుతో కూతురికి వివాహంచేసి.... చిన్న పాన్‌షాపు పెట్టుకొని చీకూ చింతా లేకుండా జీవిస్తున్నాడు.

"బాబాయ్! నా పేరు పెట్టుకొని ఎవరో దొంగతనాలు చేస్తున్నారు. వారి అంతు చూడాలి" ముక్తసరిగా తను వచ్చిన కారణాన్ని వివరించాడు షాడో.

"రాజా బేటా! నాకు రెండు రోజులు వ్యవధి యివ్వు. ఆ ముఠా ఈ ప్రాంతాల్లోనే వుందని అంటున్నారు. తెలుసుకొని చెప్తాను" ప్రామిస్ చేశాడు సీతారామ్.

అన్నట్లుగానే మరునాడు సాయం సమయానికి ఇన్‌ఫర్మేషన్‌తో తిరిగివచ్చాడు.

"బేటా.... పెరేడ్ గ్రౌండ్స్ ప్రక్కన సీబర్డ్ క్లబ్ వుంది. అందులో ఈ ముఠాకు సంబంధించిన వివరాలు తెలుస్తాయని వినవచ్చింది."

కాలకృత్యాలు తీర్చుకొని స్మార్ట్‌గా తయారై వున్నారు ముఖేష్, శ్రీకర్, వాసులు. పంజాబీ డ్రస్‌తో దేవకన్యలా మెరిసిపోతోంది బిందు.

టాక్సీలో సీబర్డ్ క్లబ్ దగ్గిరికి వెళ్ళారు.

"ముఖేష్ ...ఇక మన ఎస్సైన్‌మెంట్ స్టార్ట్ అయింది" టాక్సీ దిగుతూనే హెచ్చరించాడు షాడో.

రెండవ తలుపు తెరుచుకొని దూరంగా వెళ్ళిపోయాడు ముఖేష్. వాసు మరొకపక్కకు పోయాడు. శ్రీకర్ అందరికంటే ముందు క్లబ్‌లోకి వెళ్ళాడు. బిందును వెనుకగా రమ్మని చెప్పి షాడో క్లబ్ ఆవరణలో అడుగు పెట్టాడు.

వరండాలోనే రిసెప్షన్ డెస్క్ వుంది. వందరూపాయల నోటును రిసెప్షనిస్టు మీదికి విసిరాడు షాడో. ఆమె ఇచ్చిన టోకెన్‌ని ముఖద్వారంవద్ద చూపించి లోనికి పోయాడు.

ఎయిర్‌కండిషన్డ్ హాలు అది. కస్టమర్స్‌తో కిక్కిరిసి వుంది. నీలంరంగు యూనిఫాం ధరించిన వెయిటర్లు పానీయాలు నింపిన గ్లాసులతో హడావుడిగా అటూయిటూ తిరుగుతున్నారు.

ఒక చివరగా వున్న టేబిల్ దగ్గిరికి వెళ్ళి, బేరర్‌ని పిలిచి విస్కీ ఆర్డర్ యిచ్చాడు షాడో.

ఒకరి తరువాత ఒకరుగా ముఖేష్, శ్రీకర్, వాసు, బిందులు....ఆ పరిసరాలలో వున్న కుర్చీలను ఆక్రమించుకున్నారు.

కోకాకోలా తెప్పించుకుంది బిందు. విస్కీ సిప్‌చేస్తున్న షాడోవంక కోపంగా చూపింది.

అది గమనించనట్లు వచ్చేపోయే వారివంక చూస్తున్నాడు షాడో. ఆర్డినరీ బార్‌రూమ్ అది. ప్రత్యేకమైన ఎట్రాక్షన్స్ ఏమీ లేవు.



పక్క నుంచి పోతున్న వెయిటర్‌ని సైగచేసి దగ్గిరికి పిలిచాడు; "స్పెషల్ ప్రోగ్రాంలు ఏమైనా వున్నాయా?" పదిరూపాయల నోటును టేబిల్‌మీద పెడుతూ అడిగాడు.

ముఖంలో ఎటువంటి భావాలు కనిపించనీయకుండా సీరియస్‌గా ఆ నోటును జేబులో పెట్టుకున్నాడతను.

"గ్రౌండ్ ఫ్లోర్‌లో సెక్సీ బాంబ్ సుమిత్ర డాన్స్ వుంది. గాంబ్లింగ్ సెక్షన్ బేస్‌మెంట్‌లో వున్నది" అని అర్జంటుగా అవతలకి వెళ్ళిపోయాడు.

విస్కీగ్లాసు ఖాళీచేసి లేచి నిలబడ్డాడు షాడో. కర్టెన్‌తో మూసివున్న ద్వారం దగ్గిరికి వెళ్ళాడు.

పహిల్వాన్‌లవంటి దృఢకాయులు యిద్దరు అక్కడ నిలబడి వున్నారు. వాలెట్ తెరిచి పట్టుకున్నాడు షాడో. రెండు వందరూపాయల నోట్లు చేతులు మారాయి. కర్టెన్ తొలగించి గాంబ్లింగ్ హాలుకు దారిచూపించారు వారిద్దరూ.

రకరకాల ఆటలు, మహా రంజుగా నడుస్తున్నాయి. ఒక్కొక్క టేబుల్‌దాటి యారో షూటింగ్ కౌంటర్ దగ్గిరికి వెళ్ళాడు షాడో.

"మీరు కోరిన నెంబర్‌ని కొడితే పదిరెట్లు యిస్తాం. మేం చెప్పిన నెంబర్‌ని షూట్ చేస్తే పాతికరెట్లు యిస్తాం. జంటిల్మన్....మీ అదృష్టాన్ని, మీ చేతి నేర్పరితనాన్ని పరీక్షించుకోండి!" మత్తెక్కించేలా నవ్వుతూ మాటలతో అక్కడ చేరిన వారందర్నీ మురిపిస్తున్నది కౌంటర్‌లో వున్న సుందరి.

అక్కడే నిలబడి వెయిటర్‌చేత మరో రెండు పెగ్గుల

విస్కీ . తెప్పించుకున్నాడు షాడో. కళ్ళు ఎర్రబడ్డాయి. కొద్దిగా తూలుడు కనిపించటం ప్రారంభించింది.

ఆఖరి పెగ్‌ని రెండుగుక్కల్లో ఫినిష్ చేసి వాలెట్‌లో నుంచి ఐదు వందల రూపాయల్ని టేబుల్‌మీదికి విసిరాడు "నెంబర్ ఫైవ్" అని అంటూ. మత్తు ఎక్కించేలా నవ్వుతూ యారోని అతనికి అందించింది డీలర్. రెక్‌లెస్‌గా విసిరాడు షాడో. యారోపోయి ఆరుమీద గుచ్చుకుంది.

"బాడ్‌లక్ సార్....ట్రై వన్స్ ఎగైన్" సానుభూతిగా అంది ఆ సుందరి. కోపంగా మరో ఐదు వందలు అదే నెంబర్‌మీద కాశాడు షాడో. ఈసారి యారో నాలుగు మీద దిగబడింది.

"ఇలా కాదు సర్....మీరు నెంబర్ని ఎన్నుకుంటే లాభంలేదు. మేము చెప్పిన నెంబర్‌మీద కాయండి. లక్ తిరిగితే మీరు కాసినదానికి పాతికరెట్లు యిస్తాం" నమ్మకంగా చెప్పిందామె.

రెండు క్షణాలు ఆలోచించి వాలెట్‌లోవున్న ఆఖరి ఐదువందలూ తీసి పట్టుకున్నాడు షాడో.

"నెంబర్ నైన్" అన్నది డీలర్.

నెంబర్ నైన్‌మీద డబ్బుపెట్టి యారోని అందుకున్నాడు. పది అడుగుల దూరంలో నెంబర్లువున్న రంగుల చక్రం....గిరగిరా తిరుగసాగింది. దాని వేగాన్ని కంట్రోలు చేసే బటన్ డీలర్ కాలిబొటన వేలికింద వుంది.



మొదటి రెండుసార్లు ఆ బటన్‌ని నొక్కి షాడో నెంబర్‌ని మిస్ చేయించిందామె.

వణుకుతున్న చేతిని అదుపులో పెట్టుకోవటానికి విఫల ప్రయత్నంచేస్తూ...కన్నుమూసి కన్ను తెరిచేటంతలో యారోని ముందుకు విసిరాడు షాడో.

డీలర్ బటన్‌ని నొక్కే టైం లేకపోయింది. యారో సూటిగా వెళ్ళి నెంబర్ నైన్‌మీద దిగబడింది.

"యక్సలెంట్ సార్....మీ చేయి మరొకరు నెంబర్ చెపితే బాగా పనిచేస్తుంది. ఈసారి మేము కూడా బెట్ చేస్తాం యారో మీరు విసరండి" అంటూ షాడో చుట్టూ మూగారు ముగ్గురు యువకులు, ఒక యువతి.

ఐదు వందలకు పాతికరెట్లు లెక్కకట్టి యిస్తూ చుటూ చూపింది డీలర్. నీలంరంగు సూటు ధరించిన ఆజానుబాహుడొకడు ఆమె సైగను అందుకొని అక్కడికి వచ్చాడు.

"సార్....యీ చిన్న చిన్న పోటీలు మీలాంటి వారికి నామర్దా సార్! ఆడాలని వుంటే రమ్మీ వుంది....బ్లాక్ జాక్ వుంది. అవి కావని అంటే సుమిత్ర డాన్స్‌వుంది. కమాన్ సార్....హావ్ ఎ బెటర్ టైం" అంటూ షాడో భుజం పట్టుకొని అక్కడినుంచి లాక్కుపోయాడు.

డీలర్ యిచ్చిన నోట్లను జేబులో కుక్కుకుంటూ తడబడుతున్న అడుగులతో అతన్ని అనుసరించాడు షాడో.

పక్కగది నీలంరంగు దీపాలతో అలంకరించబడి వుంది. మెత్తటి సోఫాలలో దాదాపు వందమంది వ్యక్తులు ఆసీనులై ఎదురుగావున్న వేదిక మీదికి చూస్తున్నారు.

షాడోని ఒక సోఫాలో కూర్చోపెట్టి....బేరర్ తెచ్చిన విస్కీ గ్లాసు చేతికి యిచ్చాడు బ్లూ సూట్ ధరించినవ్యక్తి.

ఉన్నట్లుండి వినవస్తున్న మ్యూజిక్ ఆగి పోయింది. వేదికమీది నీలంరంగు కర్టెన్ పక్కకు తొలగింది.

వెంటనే గుండెలు పిండివేసే వెస్ట్రన్ మ్యూజిక్ ప్రారంభం అయింది. ఆ మ్యూజిక్‌కి అనుగుణంగా డాన్స్ చేస్తూ వేదికమీది నుంచి కిందకిదూకి సోఫాల మధ్య తిరుగాడ సాగింది—సెక్స్‌బాంబ్ సుమిత్ర.

ఇరవై రెండు-ఇరవై అయిదు సంవత్సరాల వయస్సు వుంటుంది ఆమెకు.

అందగత్తె అని అనటం కంటె—ఆమె బిరుదు ప్రకారం సెక్స్ బాంబ్ అనటమే సముచితంగా వుంటుంది.

ప్రేక్షకులను వెర్రి ఎత్తిస్తూ....పట్టుకోవటానికి వచ్చిన చేతుల్ని నేర్పుగా తప్పించుకుంటూ అరగంటసేపు అందర్నీ పిచ్చివాళ్ళను చేసి తెరచాటుకు వెళ్ళిపోయింది.

లైట్లు వెలిగాయి....ప్రేక్షకులందరూ ఒకరి నొకరు తోసుకుంటూ వేదికవైపు పరుగులు తీశారు.

నీలంరంగు యూనిఫాం ధరించిన క్లబ్ సిబ్బంది వారందర్నీ అడ్డుకున్నారు. మరొక్కసారి మ్యూజిక్ మారింది. ఈసారి మరొక సుందరి డాన్స్ చేసింది. ఆమె ఐటమ్ ఆఖరుకాబోతున్న తరుణంలో వేదికప్రక్కనుంచి దుస్తులు మార్చుకొని హాల్లోకి వచ్చింది సుమిత్ర.

అంతవరకూ ఒక ప్రక్కగా నిలబడిన దృఢకాయు



డొకడు ఆమెకు ఎదురువెళ్ళి ఒక సోఫాలో కూర్చో పెట్టాడు.

విస్కీగ్లాసును చేతుల్లో తిప్పుతూ....లేచి. అక్కడికి సమీపంలోవున్న స్తంభాన్ని ఆనుకొని నిలబడ్డాడు షాడో.

"సుమీ ...సేట్ గోవర్ధన దాస్ యీ రోజు యిక్కడే వుంటాడు" సుమిత్ర చెవిలో రహస్యంగా అంటున్నాడా వ్యక్తి.

నిర్వికారంగా తల వూపింది సుమిత్ర. వెంటనే ఒక సన్నపాటి వ్యక్తి వారి దగ్గిరికి వచ్చాడు. అతని చేయి పట్టుకొని....మరో ద్వారం గుండా లోపలికి వెళ్ళి పోయిందామె.

హేండ్ కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ లేచి, అక్కడికి పది అడుగుల దూరంలో వున్న టెలీఫోన్ దగ్గిరికి వెళ్ళాడా దృఢకాయుడు.

డాన్సర్ అడ్డురావటం వల్ల అతనికి సమీపంలోకి వెళ్ళ లేక పోయాడు షాడో.

# 3

"వినోద్ ఎంటర్ ప్రైజెస్ చోరీ—పది లక్షల రూపాయల అపహరణ! నేటి రాత్రి బర్కత్ పురాలో నున్న వినోద్ ఎంటర్ ప్రైజెస్ ఆఫీసును కొల్లగొట్టి దాదాపు పదిలక్షల రూపాయల విలువచేసే బంగారు నగలను దోచుకుంది ఒక దొంగల ముఠా. పటిష్టమైన—ఇనుప పెట్టెను తెరిచి యీ దొంగతనం చేశారు. ఈ విషయాన్ని అధా

రంగా చేసుకొని యీ దొంగతనం షాడో ఆధ్వర్యంలో జరిగిందని భావిస్తున్నారు పోలీసులు. ఇన్వెష్టిగేషన్ కొన సాగుతున్నది."

పేపర్ మడిచి పక్కన పెడుతూ షాడో వంక చూశాడ ముఖేష్.

బిందు తొడలమీద తల పెట్టుకొని, కనులు అరమూసి ఏదో ఆలోచిస్తున్నాడు షాడో.

"సేట్ గోవర్ధన దాస్‌కీ వినోద్ ఎంటర్ ప్రయిజెస్‌కీ ఏదైనా సంబంధం వుందేమో తెలుసుకోవాలి ముందు" అన్నాడు కళ్ళు తెరువకుండానే.

వెంటనే బయటికి పరుగు తీశాడు శ్రీకర్. పావు గంటలో తిరిగి వచ్చాడు. "గురూ! యువార్ డామ్ కరెక్ట్. గోవర్ధనదాస్ ఆ కంపెనీకి మానేజింగ్ డైరక్టర్" అని చెప్పాడు.

పనామా వెలిగించుకుంటూ లేచి కూర్చున్నాడు షాడో. అందరినీ దగ్గిరికి పిలిచి ఒక పథకాన్ని వివరించాడు.

"ఈ దెబ్బతో షాడో తడాఖా వారికి తెలిసి రావాలి. ప్లాను అమోఘంగా వుంది" షాడో భుజంమీద చరుస్తూ మెచ్చుకున్నాడు ముఖేష్.

అందుకు కావలిసిన ఏర్పాట్లు చేయటానికి కదిలి పోయారు శ్రీకర్, వాసులు.

* * *

రాత్రి పన్నెండు గంటలయింది. సీబర్డ్ క్లబ్ నెమ్మదిగా ఖాళీ అవటం ప్రారంభించింది. పోర్టికోలో వున్న



కారులన్నీ ఒకటొకటిగా వెళ్ళి పోయాయి. మూడే మూడు అంబాసిడర్లు మిగిలిపోయాయి.

పెరేడ్ గ్రౌండ్స్ చుట్టూ తిరుగుతున్న సిమెంట్ రోడ్డు మీదినుంచి పక్కకు మళ్ళి మెల్లిగా క్లబ్ ఆవరణకు సమీపంలో ఆగింది ఒక టాక్సీ.

తెల్లటి దుస్తులు ధరించిన యిద్దరు యువకులు టాక్సీ లోనుంచి దిగి క్లబ్ ఎదురుగా వున్న ఇరానీ హోటల్‌లోకి వెళ్ళారు.

మరో రెండు నిముషాలు గడిచిన తరువాత ఆరు అడుగుల పైనవున్న భారీ ఆకారం టాక్సీలోనుంచి బయటికి వచ్చింది.

క్లబ్ గేటుకు ఆనుకొని నిలబడి బీడీ కాల్చుకుంటు న్నాడు వాచ్‌మన్. అతని దగ్గిరికి వెళ్ళి అగ్గిపెట్టె అడిగిందా భారీ ఆకారం.

"చిచ్చా! ఉద్యోగం ఎలావుంది? నిలబడి నిలబడి విసుగు పుట్టటం లేదూ?" అంటూ సానుభూతితో మాటలు ప్రారంభించింది.

మాటలాడటానికి తోడుదొరికేసరికి డ్యూటీ సంగతి మరిచిపోయి కబుర్లుచెప్పటంలో మునిగిపోయాడువాచ్‌మన్.

టాక్సీలోనుంచి ఒక యువతి దిగి చల్లగా కాంపౌండ్ లోకి అడుగు పెట్టటం గాని.... నిలబడివున్న మూడు అంబాసిడర్ల పెట్రోలు టాంక్‌లలో పంచదార పొయ్యటం గాని అతనికి కనిపించలేదు.

నిశబ్దంగా తన పని పూర్తి చేసుకొని చేతులు దులుపు

కుంటూ కాంపౌండ్ దాటి ఇరానీ హోటల్లోకి వెళ్ళి పోయిం దామె.

పది నిముషాలు గడిచాయి. క్లబ్ లోనుంచి ఒక వ్యక్తి వచ్చి పోర్టికో చివరగా వున్న అంబాసిడర్‌లో కూర్చు న్నాడు. ఇంజన్ స్టార్ట్ చేసి ఆవరణ దాటించాడు. వంద గజాల దూరం పోయి ఆగి పోయింది అంబాసిడర్. పెట్రోలు టాంక్‌లో పడిన పంచదార పలుకులు కార్బొ రేటర్‌కి అడ్డుపడ్డాయి

ఎంత ప్రయత్నించినా అంబాసిడర్ స్టార్ట్ కాకపో టంతో విసుగుపుట్టి "టాక్సీ....టాక్సీ!!" అని పిలిచాడు ఆ వ్యక్తి.

"జావ్ భాయీసాబ్....గిరాకీ వచ్చింది" భారీ ఆకా రంతో అన్నాడు వాచ్‌మన్.

పెదవి విరిచి తల అడ్డం తిప్పింది భారీ ఆకారం.

మరొక టాక్సీని పిలిచి అందులో వెళ్ళి పోయాడు అంబాసిడర్ ఓనర్.

క్లబ్బు తలుపులు తెరుచుకున్నాయి. అంతకు ముంద రోజు డాన్సర్ సుమిత్రతో మాటాడిన వ్యక్తి పోర్టికోలో వచ్చాడు.

"వస్తా చిచ్చా....బండిని రిటన్ చేయాలి" అంటూ వాచ్‌మన్ దగ్గిర శలవు పుచ్చుకొని టాక్సీ ఎక్కింది భారీ ఆకారం.

పోర్టికోలోనుంచి బ్లూ అంబాసిడర్ ఒకటి కదిలి రోడ్డు మీదికి వచ్చింది.



రెండుసార్లు హారన్ మ్రోగించి దాని వెనకనే బయలు దేరింది టాక్సీ. బ్లూ అంబాసిడర్ కూడా అర ఫర్లాంగు దూరం పోయి ఆగిపోయింది.

విసుక్కుంటూ కిందికి దిగి బాయ్‌నెట్ తెరిచాడు దాని ఓనర్.

టాక్సీ అంబాసిడర్ ప్రక్కన ఆపి "ఏం సార్ ఇంజన్ ట్రబుల్ యిస్తున్నదా?" అంటూ కిందికి దిగింది భారీ ఆకారం.

పది నిముషాలపాటు ఇంజన్‌ని పరీక్షించి "లాభం లేదు సార్....కార్బొరేటర్ ట్రబుల్. టాక్సీ ఎక్కండి, తీసుకు పోతాను" అన్నది.

వాచీవంక చూసుకొని కొద్దిసేపు తటపటాయించి టాక్సీలో కూర్చున్నాడా వ్యక్తి.

కదిలి ముందుకు సాగింది టాక్సీ. వందగజాల దూరం వెళ్ళి అది కూడా ఆగిపోయింది. "వాట్ యీజ్ దిస్ నాన్సెన్స్?" కోపంగా అన్నాడా వ్యక్తి.

"నథింగ్ బట్ ఎ లిటిల్ బిట్ అఫ్ న్యూసెన్స్. మర్యాదగా మాటాడకుండా కూర్చుంటే మంచిది మిష్టర్. అరిచి గొడవచేస్తే ... నీకే నష్టం" అంటూ టాక్సీ తలు పులు తెరుచుకొని లోపలికి వచ్చారు తెల్లటి దుస్తులు ధరిం చిన ఇద్దరు యువకులు.

"ఎవరు మీరు? ఏమిటీ దౌర్జన్యం?" ఖంగారుగా అడి గాడా వ్యక్తి.

సమాధానంగా మెడమీద బలంగా గుద్దాడొక యువ

కుడు. ఆ దెబ్బతో స్పృహతప్పి సీటుకు జారగిల పడి పోయాడు బ్లూ అంబాసిడర్ ఓనర్.

స్టీరింగ్ ముందున్న భారీ ఆకారం మరో రెండు సార్లు హారన్ మ్రోగించింది. రోడ్డుప్రక్కన చెట్ల నీడలలో నిల బడిన యిద్దరు మగవారు.... ఒక యువతి గబ గబా వచ్చి టాక్సీ ఎక్కారు.

"బాబాయ్... తెల్లవారేసరికి బ్లూ అంబాసిడర్‌ని బాగు చేయించి....ఎక్కడ ఆగి పోయిందో అక్కడే వదిలే యాలి" తనతోపాటు వచ్చిన వృద్ధునితో అన్నా డొ యువకుడు.

"ఫికర్ మత్ కరో బేటా! తెల్లవారకముందే పని పూర్తి చేయిస్తాను" అంటూ టాక్సీ దిగి వెళ్ళి పోయాడు వృద్ధుడు.

"వాసూ.... స్పీడప్" స్టీరింగ్ ముందున్న భారీ ఆకారాన్ని హెచ్చరించాడా యువకుడు.

పావు గంటలో రాణీగంజి సందులో ఆగింది టాక్సీ. తెలుపు రంగు దుస్తులు ధరించిన యువకులిద్దరూ స్పృహ తప్పివున్న వ్యక్తిని ఇంట్లోకి మోసుకు పోయారు. కాళ్ళు చేతులు దృఢంగా బంధించి ఒక గదిలో పడుకో బెట్టి తలుపు గొళ్ళెం పెట్టారు.

## 4

మెడమీద పలుగులతో పెట్టి పొడుస్తున్నట్లు బాధ పడుతూ కళ్ళు తెరిచాడు జీవన్. కదలటానికి వీలు



లేకుండా కాళ్ళు చేతులు బంధించి వున్నాయి. అప్రయత్నంగా అతని మనసు గడిచిన రాత్రి జరిగిన విషయాలను మననం చేసుకోవటం ప్రారంభించింది.

సుమిత్రను పార్టీతో పంపించి తను స్థావరానికి బయలు దేరాడు. దారిలో కారు ఆగిపోయింది. టాక్సీ డ్రయివర్‌లా నటించి తనను ఏమార్చాడొక వ్యక్తి. అతని సహచరులు తన్ను దెబ్బతీసి బంధించారు. ఎవరు వారు? ఎందుకు బంధించారు?

ఎంత ఆలోచించినా అతనికి సమాధానం లభించలేదు. తనను బంధించిన వారి మాటల తీరు, ఆ దుస్తులు.... అవన్నీ తలుచుకుంటే.... జీవన్ శరీరం చెమటలతో నిండటం ప్రారంభించింది. కొంపతీసి పి. ఐ. డీలు కాదుగదా! తన విషయం వారికి తెలిసిందేమో!

కిర్రుమని శబ్దంచేస్తూ గది తలుపు తెరుకుంది. గత రాత్రి అతన్ని బంధించిన యువకుల్లో ఒకతను లోనికి వచ్చి తలుపులు దగ్గిరికి లాగాడు.

"ఎవరు మీరు? నన్నెందుకు బంధించారు?" కోపంగా ప్రశ్నించాడు జీవన్.

"మీ స్థావరం ఎక్కడ వుంది? మీ బాస్ ఎవరు?" ఎదురు ప్రశ్నలు వేశాడా యువకుడు.

మౌనం వహించాడు జీవన్. ఇక మాటాడితే మర్యాద దక్కదని అతనికి అర్థం అయి పోయింది. వారెవరో పి. ఐ. డీలకు సంబంధించిన మనుష్యులే. సందేహం లేదు.

"మిష్టర్.... నీ చేత ఎలా మాట్లాడించాలో మాకు తెలుసు. ఎందుకు బాధలను కోరి ఆహ్వానించుకుంటావ్?"

"మీరు ఏం చేసినా నా సమాధానం ఒక్కటే. మీ మాటలు నాకు అర్థం కావటంలేదు. నాకేమీ తెలియదు" ముక్తసరిగా సమాధానం యిచ్చాడు జీవన్.

మారు మాటాడకుండా వెళ్ళిపోయాడా యువకుడు. సాయం సమయానికి ఒక ఇత్తడి ప్లేటులో నాలుగు రొట్టెలు పెట్టుకొని తిరిగివచ్చాడు. కట్లు వదులుచేసి ప్లేటు ముందుకు తోశాడు.

అవకాశం లభిస్తే అక్కడినుండి దాటుకుందామని చూశాడు జీవన్. కాని ఆ యువకుడి పాంటు జేబులో నుంచి బయటికి కనిపిస్తున్న రివాల్వర్ ఆ ఆలోచనను ముందుకు సాగనీయలేదు.

ప్లేటు ఖాళీ అవగానే యధాప్రకారం బంధించి వెళ్ళిపోయాడతను. రాత్రి పది గంటలకు తలుపు తెరుచుకున్న శబ్దం.... జీవన్ నిద్రను చెడగొట్టింది.

"పిచ్చి వేషాలు వేస్తే వళ్ళు చీరేస్తాం. నోరు మూసుకొని లోపలికి వెళ్ళు" అన్న మాటలు వినవచ్చాయి. బలవంతంగా లోపలికి నెట్టబడ్డాడొక వ్యక్తి. ఆ విసురుకు బాలెన్స్ తప్పి నేలమీద బోర్లాపడి పోయాడతను. తలుపు మూసుకుంది పడిన చోటినుంచి కదలలేదతను.

కదులుతాడేమో.... మాటాడిద్దామని ఎదురు చూసిన జీవన్‌కి ఆశాభంగమే ఎదురయింది, ఒక అరగంట తరు



వాత అతను గాఢనిద్ర పోతున్నట్లు అతని ఉచ్ఛ్వాస నిశ్వాసాల శబ్దం తెలియచేసింది.

* * *

తెల్లవారింది. ఈసారి ఇద్దరు యువకులు గదిలోకి వచ్చారు. ఒక యువకుడు రివాల్వర్‌తో ఒక మూల నిలబడగా—రెండవ యువకుడు బంధితులకు బ్రేక్ ఫాస్ట్ అందించాడు.

కాఫీ త్రాగుతూ కనుచివరల నుంచి రెండవ బంధితుణ్ణి పరిశీలనగా చూశాడు జీవన్.

ఇరవై ఆరు ...ఇరవై ఏడు సంవత్సరాల వయస్సు వుంటుంది. ఆరు అడుగుల పర్సనాలిటీ-వుంగరాల జుట్టు.. చిందరవందరగా ముఖం మీదికి పడుతున్నది. చురుకైన కనులు....నవ్వుతున్నట్లు కనిపించే పెదిమలు....ఆకర్షణీయంగా అగుపిస్తున్నాడతను. ఆ చూపుల్లో ప్రతిఫలిస్తున్న నిర్లక్ష్యం, రెక్‌లెస్‌నెస్ జీవన్‌ని వెంటనే ఆకట్టుకున్నాయి.

"రాజా! మర్యాదగా చెప్పు....దొంగిలించిన డబ్బు ఎక్కడ దాచావ్?" రివాల్వర్ పట్టుకున్న యువకుడు అతన్ని ప్రశ్నించాడు.

కాఫీ కప్పును క్రిందపెట్టి....జేబులోనుంచి పనామా సిగిరెట్ పాకెట్ తీసి వెలిగించుకున్నాడు ఆ యువకుడు.

నిర్లక్ష్యంగా పొగ అతని మీదికి వదిలి గోడకు చేరగిలబడి కూర్చున్నాడు.

"రాజా! యిరవైనాలుగు గంటలు వ్యవధిఇస్తున్నాం.

మర్యాదగా బయట పెట్టకపోతే....ఆ తర్వాత అనవన రంగా బాధ పడతావ్."

అప్పటికీ జవాబు యివ్వలేదు రాజు. బంధించడానికి వచ్చిన యువకుడికి చేతులు అందించి....కళ్ళు మూసుకొని పడుకున్నాడు.

తలుపులు మూసుకునేదాకా ఆగాడు జీవన్. గొళ్ళెం పెట్టిన శబ్దం వినగానే దొర్లుకుంటూ రాజును సమీపించాడు.

"మిస్టర్....దూరంగా పడుకో....ఎవరయినా దగ్గిరిగా వస్తే నాకు నిద్రపట్టదు" కళ్ళు తెరవకుండానే హెచ్చరించాడు రాజు.

"నిన్నెందుకు బంధించారు?" ఆ మాటలు విననట్లు రహస్యంగా అడిగాడు జీవన్.

"ఓ బట్టల షాపుకు కన్నంవేసి దొంగతనం చేశాను."

"ఎంత?"

"పాతికవేలు."

"నాతో వస్తావా? ఇటువంటి రిస్కులు తీసుకోనవసరం లేకుండానే అటువంటి పాతికవేలు చాలా సంపాదించవచ్చు."

మెల్లిగా కళ్ళు తెరిచి జీవన్‌వంక చూశాడు రాజు.

"యస్ రాజూ! నా మాట నమ్ము. నాతో వస్తే నీకు చాలా మంచిది" నొక్కి పలికాడు జీవన్.

"మిస్టర్! యివి నూలు దారాలుకావు. వీటిని తెంపుకున్న తరువాతే పారిపోవటం అనే ఆలోచన చెయ్యాలి"



తమను బంధించి వుంచిన తాళ్ళను చూపిస్తూ అన్నాడు రాజు.

మోకాళ్ళు మడిచి అతనివైపు తిప్పాడు జీవన్. "నా బూటు సోల్‌లో రేజర్ బ్లేడు వుంది. దానితో బంధనాలను త్రెంచుకోవచ్చు" అన్నాడు....కంఠంలో ప్రతిధ్వనిస్తున్న ఆతృతను అణుచుకోవడానికి ప్రయత్నిస్తూ.

పది నిముషాలపాటు సీరియస్‌గా ఆలోచించాడు రాజు. చివరికి ఏదో నిశ్చయానికి వచ్చినట్లు తల విదిలిస్తూ, వెనక్కి విరిచి కట్టిన చేతులను కొద్దిగా కదిలించాడు.

జీవన్ ఆనందానికి అంతు లేకపోయింది. మోకాళ్ళను సాధ్యమైనంతవరకూ మడిచి రాజు చేతులకి దగ్గిరిగా జరిగాడు. వెనకనుంచి అతని బూట్ సోల్‌ని పట్టుకొని గట్టిగా లాగాడు రాజు. అందులోవున్న రేజర్ బ్లేడు జారి క్రిందికి వచ్చింది.

అతి ప్రయత్నంమీద దాన్ని వ్రేళ్ళ మధ్య యిరికించుకొని జీవన్ చేతులకున్న బంధనాలను తొలగించాడు. కట్లు నడలగానే నరాల్లోని రక్తం వుధృతంగా ప్రవహించి జీవన్ కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి. చేతులు బండబారి ఒక పట్టాన పనిచేయలేదు. కాని బయటవున్నవారు ఏ క్షణంలోనైనా లోనికి రావచ్చన్న భయం అతన్ని తొందరపెట్టింది. చకచకా కాళ్ళకున్న తాళ్ళను వూడతీసుకొని, రాజుకుకూడా విముక్తి కలిగించాడు.

ఇక అక్కడినుంచి తప్పుకోవాలి. ఆ గదికి ఒకే ఒక కిటికీ వున్నది. దాని వూచలు చాలా దృఢంగా వున్నాయి. వాటిని వంచటం చాలా కష్టం.

నిస్సహాయంగా రాజువంక చూశాడు జీవన్. సిగరెట్ వెలిగించుకొని పొగను రింగులు రింగులుగా వదులుతూ తలుపులకు చెవిని ఆనించి బయటి శబ్దాలను వింటున్నాడు రాజు.

రెండు నిముషాలు ఆగి "హల్లో! ఎవరయినావున్నారా! హల్లో!" అని అరిచాడు గట్టిగా.

మొదటిసారి సమాధానం రాలేదు. మరొక సారి పిలిచాడు. మూడవసారి అరిచిన అరుపుకు, అడుగులశబ్దం తలుపులకు దగ్గిరిగా వినిపించింది.

"మిస్టర్! గొడవచేయకుండా పడివుండండి. మమ్మల్ని డిస్టర్బ్ చేస్తే అనుభవిస్తారు" కరుకుగా హెచ్చరించిందొక కంఠం.

"జ్ఞానోదయం అయింది సార్....డబ్బు ఎక్కడ దాచానో చెప్తాను" సిగరెట్‌ని గది మూలకు విసిరి చొక్కా చేతులు మడుస్తూ అన్నాడు రాజు.

తలుపు తెరుచుకొంది. ఒక తల లోనికి తొంగి చూపింది.

పిడికిలి బిగించి ఫట్ మని తలమీద కొట్టాడు రాజు. ఆ దెబ్బకు దిమ్మెరపోయి ముందుకు పడిపోయింది తల తాలూకు శరీరం. కింద పడకుండా భుజాలు పట్టుకొని గదిలోకి లాగాడు రాజు. తలుపు ఓరగా తెరిచి బయటికి తొంగి చూశాడు.

అవతలిగది ఖాళీగా వుంది. ఎవరూ లేరు. జీవన్‌కి సైగచేసి నిశబ్దంగా బయటికి వెళ్ళాడు.



రోడ్డుమీదికి వచ్చి, ఒక టాక్సీలో కూర్చునే దాకా జీవన్ గుండెలు గుబగుబ మంటూనే వున్నాయి.

"థేంక్స్ రాజూ! నీ మేలు ఎన్నటికీ మరిచిపోలేను. ఈ సంగతి చెపితే బాస్ నిన్ను తప్పకుండా గౌరవిస్తాడు. నువ్వే చూస్తావ్‌గా!" అంటూ డ్రయివర్‌తో లంగర్ హౌస్ అని చెప్పాడు

సీటుకు చేరగిలపడి కూర్చుని మౌనంగా తల వూపాడు రాజు.

* * *

రాణీగంజి బస్ స్టాప్ దగ్గరే వుంది సీతారామ్ పాన్ షాప్. దానిదగ్గిర నిలబడి టాంక్‌బండ్ వైపు దూసుకు పోతున్న టాక్సీని గమనిస్తూనే వున్నారు వాసు, ముఖేష్‌లు.

షాపులో కూర్చుని బిజినెస్ చూస్తున్నది బిందు. "ఇక ఆలస్యం దేనికి? బయలుదేరుదాం" అన్నది షాపులోనుంచి బయటికి వస్తూ.

అదే సమయంలో మెడ రుద్దుకుంటూ పరుగు పరుగున అక్కడికి వచ్చాడు శ్రీకర్.

"ఏదో చిన్న దెబ్బ కొడతానంటే యీ పనికి వప్పుకున్నాను. తల తిరిగిపోయేటట్లు కొట్టాడు. ఇక నా జన్మలో యిటువంటి డ్యూటీలకు అంగీకరించను" బిందుతో కంప్లయింట్ చేశాడు.

"నీ గోడు వినడానికి యిప్పుడు వ్యవధిలేదు. ముందు ఒక టాక్సీని చూడు" పాన్ షాపు మూసి తాళాలు వేస్తూ హెచ్చరించాడు ముఖేష్.

మాటల్లోనే ఒక టాక్సీని నడుపుకుంటూ వచ్చాడు సీతారామ్. అందర్నీ ఎక్కించుకొని వేగంగా టాంక్ బండ్ వైపు పోనిచ్చాడు.

# 5

లంగర్ హౌస్ దాటగానే ఒక కంకర రోడ్డుమీదటాక్సీని ఆపించి కిందికి దిగాడు జీవన్. పనామా పొగలు వదులుతూ చుట్టూ చూశాడు రాజు. అంతా కొండప్రాంతం.

కనుచివరలనుంచి తనకు రెండు ఫర్లాంగులదూరంలో ఆగిన పాత టాక్సీని గమనించి నవ్వుకుంటూ జీవన్‌ని అనుసరించాడు.

అరగంట గడిచిన తర్వాత ఒక చిన్న కొండ లోయలోకి దారి కనిపించింది. లోయ మధ్యగా వున్న ఒక పురాతన బంగ్లా వారికి స్వాగతం యిచ్చింది.

తమను అనుసరించి వస్తున్న వారిని తలుచుకొనిజాలిగా నిట్టూర్చాడు రాజు. వారు ఆ బంగ్లాను చూడటం అసంభవం. కొండ గుట్టలమీద దాదాపు పదిమంది వ్యక్తులు కాపలా నిలబడి వున్నారు. వారికి కనిపించిన మరుక్షణం అంతా గందరగోళం అయిపోతుంది.

బంగ్లాను సమీపించి....లోపలి వరండాలో రైఫిల్స్ పట్టుకొని నిలబడిన వ్యక్తుల్ని చూసి కనుబొమ్మలు ఎగరవేశాడు.

"జీవన్....బాస్ నువ్వు రాగానే తన దగ్గిరికి పంపించమని చెప్పారు" రాజు వంక అనుమానంగా చూస్తూ అన్నాడొక వ్యక్తి.



"రాజూ! యూ బెటర్ వెయిట్ హియర్....నేను పది నిముషాలలో వచ్చేస్తాను" అంటూ అతన్ని అక్కడేవదిలి హడావుడిగా లోపలకు వెళ్ళిపోయాడు జీవన్.

వరండాలో వున్న ఒక బెంచీమీద కూర్చుని కిటికీలో నుంచి బయటకు చూడటం ప్రారంభించాడు రాజు— రూపంలో చలామణీ అవటానికి ప్రయత్నిస్తున్న షాడో.

అతని హృదయంలో ఆలోచనా తరంగాలు నిలువెత్తున ఎగసి పడుతున్నాయి. అనుకున్న ప్రకారం అంతవరకూ సాఫీగానే జరిగింది. యికముందు ఎటువంటి సమస్యలు ఎదురౌతాయో! వాటిని ఎలా ఎదుర్కోవాలో!!

పావుగంట తరువాత తిరిగి వచ్చాడు జీవన్. అతని ముఖకవళికలు చూసి బాస్‌తో ఇంటర్వ్యూ ఏమంత సుఖకరంగా లేదని అంచనా వేశాడు షాడో.

"రాజా....బాస్ యీ సాయంత్రం నీతో మాట్లాడతామని చెప్పారు. అంతవరకూ నువ్వు రెస్ట్ తీసుకో" అంటూ ఒక గది దగ్గిర విడిచి వెళ్ళిపోయాడు జీవన్.

గదిలో ఒక మంచం, టేబిల్, ఛైర్ వున్నాయి. మంచం మీద మేను వాల్చి అప్రయత్నంగా గోడకున్న కిటికీవంక చూశాడు షాడో. కిటికీ ఆవల అన్నీ చెట్ల గుబుర్లు, ఆ చెట్లక్రింద రైఫిల్‌తో వచ్చి నిలబడుతున్నాడు ఒక వ్యక్తి. రైఫిల్ బారెల్ షాడో కిటకీ వైపే గురి పెట్టబడి వుంది.

* * *

"డామిట్! మనకు మస్కా కొట్టబడింది" ఒక పెద్ద రాతి బండచాటున మోకరించి కూర్చుని విసుగ్గా అన్నాడు ముఖేష్.

బైనాక్యులర్స్‌లో కొండ గుట్ట మీదికి చూస్తున్న బిందు ...అతని మాటలతో ఏకీభవిస్తూ తల వూపింది.

తాము వున్న ప్రదేశాన్ని దాటి మరో రెండు అడుగులు వేస్తేచాలు.... గుట్టమీద కాపలాగా నిలబడిన వారికి కనిపించి తీరతారు. వాళ్ళు మిగిలినవాళ్ళను హెచ్చరించటం. అంతవరకూ పడిన పాట్లు అన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవటం వెంటవెంటనే జరుగుతుంది.

"బిందూ....మనం యిలా గుంపుగా పచార్లు చేస్తే ఎవరో ఒకరు గమనించక మానరు. ఏం చేద్దాం?" బిందునే సలహా అడిగాడు ముఖేష్.

"చేయాల్సింది ఏముంది? వంతులవారీగా యిక్కడ మకాం వేయటమే!" తన అభిప్రాయాన్ని వెల్లడించాడు శ్రీకర్.

రెండు క్షణాల్లో వంతులు వేసుకున్నారు. మొదటి వంతు వాసుకు వచ్చింది. అతన్ని అక్కడే వదిలి మిగిలిన వారందరూ వెనుతిరిగారు.

ఒక బండరాయి చాటున కుదురుగా, కంఫర్టబుల్‌గా కూర్చుని బైనాక్యులర్స్‌లో కొండలోయను గమనించటం ప్రారంభించాడు వాసు.

# 6

సాయంత్రం నాలుగు గంటలయింది. గణగణా మ్రోగుతూ షాడో నిద్రకు ఆటంకం కలిగించింది ఒక ఎలక్ట్రిక్ బెల్.



బద్ధకంగా వళ్ళు విరుచుకుంటూ లేచి గది బయటకు వచ్చాడు. కారిడార్ పొడవునా వున్న గదుల్లోనుంచి అనేక మంది వ్యక్తులు కబుర్లు చెప్పుకుంటూ ఒక పెద్ద హాల్లోకి వెళుతున్నారు. వారిని అనుసరించాడు షాడో.

హాలుకు ఒక చివరగా పెద్ద కౌంటర్ లాంటిది వుంది. దానిమీద అనేక రకాల తినుబండారాలు పేర్చి వున్నాయి. ఎవరికి కావలసిన పదార్థాలను వారు ప్లేట్లలో నింపుకొని తలా ఒక మూలా నిలబడి ఆరగిస్తున్నారు.

టిఫన్ పూర్తిచేసి, కాఫీ త్రాగుతూ సిగిరెట్టు వెలిగించుకున్నాడు షాడో.

మరుక్షణం అందరి చూపులు అతని మీదికి మళ్ళాయి. హాల్లో చీమ చిటుక్కుమన్నా వినిపించేటంత నిశబ్దం ఆవరించుకుంది.

"మిస్టర్! సిగిరెట్లు తాగకూడదిక్కడ. బాస్ చూస్తే ప్రమాదం. ఆర్పేయ్" షాడో పక్కనవున్న వ్యక్తి ఒకరు మెల్లిగా హెచ్చరించాడు.

విననట్లు నటించాడు షాడో. అతను ఏదో అందామని నోరు తెరిచి వెంటనే మూసుకొని, గబగబా అవతలికి వెళ్ళిపోయాడు.

హాలుకు ఎడమ ప్రక్కగా వున్న తలుపులు తెరుచుకున్నాయి. యాభై సంవత్సరాల వయస్సున్న వ్యక్తి ఒకరు ఠీవిగా అడుగులు వేస్తూ అక్కడికి వచ్చాడు.

అందరూ గౌరవపూర్వకంగా లేచి నిలబడి అతనివైపు తిరిగారు. అతను....షాడోవైపు ఒకసారి చూశాడు. ఆ

ముఖంలో క్షణంపాటు పేరు పెట్టలేని భావాలు కని మరుక్షణం మాయం అయ్యాయి.

అందరితోపాటు తనుకూడా లేచి నిలబడ్డాడు షా తాపీగా సిగిరెట్టు కాల్చుకుంటూ గోడకు ఆనుకున్నాడు.

"నెంబర్ థర్టీ టూ" ఖంగుమన్నది ఆ వ్యక్తి కం

ఒక మూలగా నిలబడిన గుంపులోనుంచి సన్న పొడవుగా వున్న వ్యక్తి ఒకరు చేతులు కట్టుకొని వ పోతూ ముందుకు వచ్చాడు.

"సీబర్డ్ క్లబ్ నుంచి జీవన్‌ని స్థావరం చేర్చే బా నీది డ్యూటీ మరిచిపోయి,తప్పతాగి స్పృహలేకుండా పోవటం నేరమా, కాదా?"

"బాస్....పొరపాటు యిపోయింది. ఇక ము యిలాంటి తప్పు చెయ్యను. మన్నించండి బాస్....క్ష చండి" కంపిస్తున్న స్వరంతో వేడుకున్నాడా వ్యక్తి. ముఖం మరింత గంభీరంగా మారింది.

"పొరపాట్లు చేసేవాళ్ళు నా ముఠాలో వుండకూ నీ నిర్లక్ష్యంవల్ల జరుగరాని సంఘటన జరిగిపోయిం

"బాస్....ఈ ఒక్క తప్పు కాయండి బాస్. ఇ ముందు జాగ్రత్తగా వుంటాను." ఆ వ్యక్తి మాటలాడ ముగియనేలేదు. మాజిక్‌లా ఒక రివాల్వర్ బాస్ చేతి ప్రత్యక్షమయింది.

దీనంగా అరుస్తూ నేలకు ఒరిగిపోయాడా అనుచరు అతని గుండెల మీదినుంచి రక్తం కారి హాలు గచ్చుపై చిన్నమడుగు కట్టింది. పాలిపోయిన ముఖాలతో చూస్తు



పక్కకు తిప్పుకొని నిలబడ్డారు అందరూ. పొగలు కక్కు-తున్న రివాల్వర్‌ని పాంటు జేబులో పెట్టుకున్నాడు బాస్. "మీ అందరికీ మరొకసారి హెచ్చరిస్తున్నాను. తప్పుచేస్తే అంతకు దండన మరణమే. జాగ్రత్తగా వళ్ళు దగ్గిర పెట్టుకొని సంచరించండి." అంటూ షాడో వంక చూశాడు.

ఆఖరి దమ్ములాగి సిగిరెట్‌ని బూటు కింద వేసి నలుపుతూ విటారుగా నిలబడ్డాడు షాడో.

"మిస్టర్....నా స్థావరంలో సిగిరెట్లు కాల్చకూడదని తెలియదా?" ఖంగుమన్న గొంతుకతో అన్నాడు బాస్.

"ఇప్పుడే తెలిసింది"

"తెలిసికూడా యింకా స్మోక్ చేస్తూనే వుండటంలో నీ అభిప్రాయం?"

"సిగిరెట్ లేకుండా నేను లేను. నేను వున్నచోట సిగిరెట్ తప్పనిసరిగా వుంటుంది."

"మిస్టర్....మాటలు మహా నిర్లక్ష్యంగా వస్తున్నాయి"

"మీకు సరిపడకపోతే చెప్పండి. నా మాటలు భరించలేని వారితో పొత్తు నాకు అనవసరం."

"నా స్థావరంలో అడుగుపెట్టిన తర్వాత అన్నీ నా మాట ప్రకారమే జరగాలి."

"దేవుడికే తలవంచలేదు నేను. నీ మాట వింటానని అనుకోవటం భ్రమ."

బాస్ ముఖం ఆగ్రహంతో ఎర్రగా కందిపోయింది. అప్రయత్నంగా చెయ్యి పాంటు జేబుమీదికి వెళ్ళింది.

"రివాల్వర్ బయటికి వస్తే అటోయిటో తేలిపోతుంది.

ఆలోచించుకొని ఆ పని చెయ్యండి." తాపీగా చె
చాడు షాడో.

ఆ మాట వినగానే రెండు క్షణాలపాటు తటపట
చాడు బాస్. అందరూ తననే గమనిస్తున్నట్లు గ్ర
బలవంతంగా ముఖం మీద చిరునవ్వును పులుముకున్

"భేష్....మాటలు వున్నంత వాడిగా చేతలు
నాకు తగినవాడివే" అన్నాడు.

షాడో సమాధానం ఇవ్వలేదు. మౌనంగా మరో
రెట్ వెలిగించుకున్నాడు. "మిస్టర్ రాజూ! జీవన్
దేషన్ మీద నీతో ఇంతవరకూ సజావుగా మాట్లా
జరిగింది. నీ నిర్లక్ష్య సమాధానాల్ని యీ సారికి
న్నాను. ఇక అసలు విషయానికి వద్దాం. కమ్ విత్
అంటూ వెనుతిరిగి అవతలి గదిలోకి దారితీశాడు.

ఆతన్ని అనుసరించాడు షాడో. ఇరవై అడుగు
రంలో వుందా గది. గోడకు ఇనుప బీరువాలు
వున్నాయి. బీరువాల నిండా రకరకాల పుస్తకాలు మ
రకాల ఆయుధాలు నిండి వున్నాయి.

గది మధ్యగా వున్న టేబిల్ మీద కూర్చుంటూ "
రాజూ....ఇప్పుడు చెప్పు నువ్వేం చేయగలవ్?"
ప్రశ్నించాడు బాస్.

"దొంగతనాలు" ముక్తసరిగా సమాధానం ఇ
షాడో.

"దొంగతనాల్లో అనేక రకాలున్నాయి."



"అన్ని రకాలు నాకు వచ్చు."

"కన్నాలు వేయగలవా?"

"తాళాలు కూడా తెరువగలను."

"ఇంటి తాళాలా?"

"కాదు. బ్యాంకు వాల్టులు."

బాస్ ముఖంలో కుతూహలం పొడచూపింది. "మిస్టర్!
టలు అన్నంత హుషారుగా చేతలు వుండవు. నాతో
హసాలాడటం మంచిది కాదు." అన్నాడు లేచి నిల
తూ.

"నేను ఒకమాట అంటే....అది చేయలేక పోవటం
టూ వుండదు. కావాలంటే పరీక్షించి చూసుకోండి.
దని తెలిస్తే మీరు విధించే శిక్షకు తల ఒగ్గుతాను."

"ఆల్‌రైట్! లెటజ్ సీ." అంటూ టేబిల్ వెనుక
న్న గోడకు అమర్చిన తెరను పక్కకు లాగాడు బాస్.
ఆరు అడుగుల ఎత్తున, మూడు అడుగుల వెడల్పున
లో బిగించి వుంది స్టీల్ వాల్టు.

"ఇది హైదరాబాద్ డెక్కన్ బ్యాంకు హెడ్డాఫీసులో
న్న స్టీల్ వాల్ట్ నమూనా. దేశం మొత్తం మీద ఇటు
టివి రెండే రెండు వున్నాయి. దీన్ని తెరువగలిగిన
రే ఆ రెంటినీ పగలకొట్టగలరు. మాటలు చాలించి ఇక
తలు చూపించు." అన్నాడు అదో మాదిరిగా నవ్వుతూ.

వాల్టును ఒకసారి పరిశీలనగా చూసి ఒక రేక్‌లో
న్న స్టెతస్కోపును అందుకున్నాడు షాడో.
వాచి చూసుకున్నాడు బాస్. "రాజూ! నీకు అరగంట

టైం ఇస్తున్నా. అరగంటలో వాల్టు తెరిచి వుండాలి. అలా జరుగని పక్షంలో నీ జీవితం ముగిసిపోయినట్లే అనుకో అంటూ బయటికి వెళ్ళిపోయాడు.

ఆ గదికి వున్న కిటికీల దగ్గరకు వెళ్ళి బయటికిచూశాడు షాడో. బాస్ అన్న ప్రకారమే అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్నాడు. కిటికీ బయట అతని అనుచరులు ఆయుధాలతో కాపలా నిలబడుతున్నారు, కిటికీలో నుంచి దూ పారిపోకుండా.

స్టెతస్కోపు చెవులకు తగిలించుకొని వాల్టు డయల్‌ని తిప్పడం ప్రారంభించాడు షాడో. కనులు మూసుకొని దృష్టినంతా వినిపించబోయే శబ్దం మీద కేంద్రీకరించాడు

డయల్ మెల్లగా తిరుగుతున్నది. దానిమీద వున్న నెంబర్లు ఒకటొకటిగా పక్కలకు పోతున్నాయి.

ఉన్నట్లుండి క్లిక్ మంటూ అస్పష్టమైన శబ్దం విని వచ్చింది. షాడో చేయి డయల్ మీద బిగుసుకుపోయింది కళ్ళు తెరిచి చూశాడు. మార్కర్ కింద ఏడు నెంబర్ వుంది. ఆ నెంబర్‌ని మననం చేసుకొని మళ్ళీ డయల్‌ని తిప్పటం మొదలు పెట్టాడు.

నిముషాలు భారంగా నడిచిపోతున్నాయి. షాడో ముఖం మీద స్వేదబిందువులు ఆవిర్భవించాయి. మళ్ళీ క్లిక్ మంది డయల్. మార్కర్ ఈసారి మూడు అంకెను చూపించింది

పావుగంట గడిచిన తరువాత నాలుగు నెంబర్లను పట్టు కున్నాడు షాడో. అయిదవ నెంబర్ ఐదు నిముషాల శేష



షాలు తీసింది. ఇరవై నిముషాలు గడిచాయి. లాకర్ సీక్వెన్స్ పూర్తిగా బయటపడింది.

స్టెత్‌ని అవతల పెట్టి హేండ్ కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ ఐదు నెంబర్లను కలిపి డయల్ మీద ప్రయో గించాడు షాడో. ఆఖరి నెంబర్ క్లిక్ మనలేదు. వాల్టు తెరుచుకోలేదు.

షాడో గుండె ఝల్లుమన్నది. ఎక్కడో పొరపాటు జరిగింది. ఏదో నెంబర్ మిస్ అయింది.

బయట నిలబడివున్న బాస్ అనుచరులు కిటికీకి మరింత దగ్గరగా వచ్చి నిలబడ్డారు. టైం చూసుకున్నాడు షాడో. అరగంటకు మరో ఎనిమిది నిముషాలే వ్యవధి వుంది. ఆ ఎనిమిది నిముషాల్లోనే లాకర్ తెరుచుకోవాలి. లేకపోతే తన సూటిపోటి జవాబులతో తిక్కరేగి వున్న బాస్.... అరక్షణంకూడా ఆలోచించకుండా ఫైరింగ్ ఆర్డర్సు ఇస్తాడు.

ఆలోచనలన్నిటినీ పక్కకు నెట్టి- జేబు రుమాలాను కళ్ళకు అడ్డుగా కట్టుకున్నాడు. స్టెతస్కోపును అందుకొని నెమ్మదిగా మొదటి నుంచీ నెంబర్లను చెక్ చేయటం ప్రారంభించాడు.

ఏడు—మూడు ...నాలుగు .... తొమ్మిది .... నాలుగు నెంబర్లు కరక్టుగానే వచ్చాయి. ఆఖరి నెంబర్‌ని అతి సున్నితంగా డయల్ తిప్పుతూ గమనించాడు. ఐదు దగ్గిర మార్కర్ మోత చేసింది. చటుక్కున గంతలు వూడ లాగి చూశాడు. అంతకు ముందు ఆరు వచ్చింది. డయల్‌ని తిప్పటంలో పొరపాటున ఒక నెంబర్ దాటిపోయింది.

గుండెల నిండా ఊపిరి పీల్చుకొని మొదటి నుంచీ కాంబినేషన్ ప్రయోగించి చూశాడు.

ఈ సారి స్టెతస్కోపు అవసరం లేకుండానే క్లిక్‌మన్న శబ్దం వినిపించింది. వాల్టు తెరుచుకొని లోపలవున్న డబ్బు కట్టలు ఎదుట ప్రత్యక్షమయ్యాయి.

గట్టిగా నిట్టూర్చి టైం చూసుకున్నాడు. అరగంటకు మరో మూడు నిముషాలు మాత్రమే వ్యవధి వుంది.

పనామా వెలిగించుకొని-ఒక కుర్చీలో కూర్చున్నాడు. టేబిల్ మీద కాళ్ళు పెట్టి.

# 7

సరిగ్గా ముప్పై నిముషాలు పూర్తికాగానే లోనికి వచ్చారు బాస్. ఎదురుగా తెరిచివున్న లాకర్‌ని చూడగానే అతని ముఖం మీది చిరునవ్వు మాయం అయిపోయింది. లాకర్ వంకా, షాడో వంకా మార్చిమార్చి చూశాడు.

"మిస్టర్ నీ పేరు ఏమిటి?"

కనులు మూసుకొని తాపీగా సిగిరెట్ కాల్చుకుంటున్న షాడో, ఆ ప్రశ్న వినగానే కళ్ళు తెరిచి చూశాడు.

బాస్ చేతిలో నల్లగా నిగనిగామెరిసిపోతూ కనిపించింది రివాల్వర్. ఆశ్చర్యంగా కనుబొమలు ఎగురవేశాడు.

"మిస్టర్! ప్రపంచం మొత్తం మీద యీ లాకర్‌ని తెరవటానికి రెండే రెండు మార్గాలున్నాయి. దీని కాంబినేషన్ అయినా తెలియాలి. లేదా గజదొంగ షాడోనైనా



తీసుకురావాలి. కాంబినేషన్ నీకు తెలియటానికి అవకాశాలు లేవు. కాబట్టి నువ్వు షాడోవే అయివుండాలి."

ఆ మాటకు చిన్నగా నవ్వుతూ టేబిల్ మీద నుంచి కాళ్ళు కిందికి దించాడు షాడో.

"షాడోనే అయితే మీ దగ్గిరికి రావాల్సిన అవసరం నాకేం వుంది?"

"నేం చేస్తున్న దొంగతనాల నన్నిటినీ షాడోకు అంటగడుతున్నది, పోలీసు డిపార్ట్‌మెంట్."

"పోలీస్ డిపార్ట్‌మెంట్ అంటగడుతున్నదా, మీరు ప్రచారం చేసుకుంటున్నారా?"

కొరడా పెట్టి కొట్టబడినట్లు ఉలిక్కిపడి చూశాడు బాస్.

"నాకు తెలుసు నువ్వు షాడోవే. వెల్ మిస్టర్ షాడో! ఇక నీ యుగం అంతరించింది" అంటూ రివాల్వర్‌ని పైకి ఎత్తాడు.

మెరుపులా కుర్చీలో నుంచి పక్కకు దొర్లాడు షాడో. టేబిల్ మీదవున్న ఒక పేపరు వెయిట్‌ని అందుకొని బలంగా బాస్ చేతికేసి విసిరాడు.

ట్రిగ్గర్ నొక్కే వ్యవధికూడా లేకపోయింది. బాస్ చేతిలోని రివాల్వర్ ఎగిరి ఆవల పడిపోయింది.

"బాస్! మీకు ముందే చెప్పాను. నా మీద ఆయుధాలు ఎత్తితే అటోఇటో తేలిపోతుందని. ఆ పేపర్ వెయిట్ మీ కణతకు తగిలివుంటే ఏమయి వుండేది?" నవ్వుతూ అడిగాడు షాడో.

బాస్ ముఖంలో రంగులు మారాయి"అయితే నువ్వు షాడోవి కావా?"అని ప్రశ్నించాడు అసందిగ్ధంగా చూస్తూ.

"మళ్ళీ మొదటికే వస్తున్నారు. షాడోనే అయితే మిమ్మల్ని చంపకుండా ఎందుకు వదిలి పెడతాను?"

ఆ మాటలోవున్న యదార్థం బాస్‌కి అవగతమయింది. నిజమే! షాడో అయితే తనను చంపకుండా ఎందుకు వదులుతాడు? కాని షాడో దొంగతనాలు మాని చాలాకాలం అయిందనీ.... ప్రస్తుతం అతను వచ్చింది-దొంగల ముఠా సందర్నీ కలిపి పోలీసులకు పట్టించటానికనీ అతనికి ఎలా తెలుస్తుంది? బాస్ ఆలోచించే విధానంలో ఆ అంశం తల ఎత్తటానికి అవకాశాలు లేవు.

"ఆల్‌రైట్ రాజూ! ఇంత కాలం షాడో పేరు పెట్టుకొని....పరాయి వ్యక్తిని యిమిటేట్ చేస్తూ అందర్నీ హడల కొడుతున్నాం. ఇక అలాంటి అవసరం లేదు. షాడోకు సాటియైన నువ్వు మాలో కలియటం చాలా ముదావహం. ఈ రోజు నుంచీ మాలో ఒకడివి. మిగిలిన మెంబర్లందరికీ వర్తించే నియమాలు కట్టుబాట్లు."

"నాకు వర్తించవు" బ్లండ్‌గా అతని మాటలకు అడ్డువెళ్ళాడు షాడో. "అందరిలాగా జీతానికి పని చేయడం నాకు ఇష్టంలేదు. చేసిన పనిలో యాభై పర్సంట్ వాటా. నా ఇష్టం వచ్చినప్పుడు వస్తా. ఇష్టంవచ్చినప్పుడు పోతా. నా రాకపోకలకు అడ్డుచెప్పకూడదు."

బాస్ ముఖంలో కోపపు ఛాయలు పొడచూపి మాయం అయిపోయాయి.

"నథింగ్ డూయింగ్ రాజూ! వాటా ఇంతవరకు ఎవ్వరికీ ఇవ్వలేదు."



"ఎవరూ నాలాగా పని చేసి చూపించలేదు."

రెండు నిముషాలపాటు ఆలోచించి విధిలేనట్లు తల వూపాడు బాస్. "ఆల్‌రైట్. చేసిన పనిలో నలభై పర్సెంట్ వాటా. నా అనుమతి లేకుండా యీ స్థావరం దాటి బయటకు వెళ్ళటానికి వీలులేదు. ఇక యీ విషయంలో వాదనలు అనవసరం. అంగీకారమా కాదా?"

బాస్ చెయ్యి టేబిల్ పక్కన వున్న కాలింగ్ బెల్ మీద పడటం కను చివరల నుంచి గమనించాడు షాడో. కొంతవరకు తన మాటలు నెగ్గించుకున్నాడు. యింకా పట్టుబడితే మొదటికే మోసం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. అందువల్ల ఎదురు చెప్పకుండా తల ఆడించాడు.

బాస్ ముఖం తేటపడింది. "వెల్ రాజూ! కంగ్రాచ్యులేషన్స్! యిక నీ గదికిపోయి విశ్రాంతి తీసుకో. కాని ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో. నువ్వు షాడోవే అనటానికి ఏ మాత్రం ఆధారం కనిపించినా... మరుసటి దినం వెలుగును చూడవు."

మాట్లాడకుండా గదిలో నుంచి బయటికి వచ్చాడు షాడో. హాల్లోని వారందరూ అతన్ని వింతగా చూస్తున్నారు. సరాసరి కౌంటర్ దగ్గరకు పోయి, ఒక విస్కీ బాటిల్‌ని తీసుకొని, తన గదికి చేరుకున్నాడు.

తను పి. ఐ. బి. లో చేరిన మరుక్షణం దేశంలోవున్న పాత వార్తా పత్రికలన్నిటినీ భారీ ఎత్తున కొనుగోలు చేశారు. అదివరలో తన ఫోటోలు ప్రకటించిన పత్రికలన్నిటినీ నాశనం చేశారు. షాడో పేరు తప్ప ఫోటో కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోబడ్డాయి.

ఏమో! పొరపాటున ఏదైనా ఫోటో బాస్ చేతికి చిక్కితే!

* * *

చీకటి పడింది. రాత్రి ఎనిమిదిగంటల వేళకు మరొక్కసారి మ్రోగింది ఎలక్ట్రిక్ బెల్. గాంగ్ అనుచరులందరూ మళ్ళీ హాల్లో సమావేశమయినారు. డిన్నర్ తీసుకునే వారు ఆ గొడవలో వుండిపోయారు. మిగిలినవారు విస్కీ గ్లాసులు పట్టుకొని కబుర్లతో కాలక్షేపం చేయటం ప్రారంభించారు.

ఒంటరిగా గదిలో కూర్చుని విస్కీ బాటిల్ అంతు చూశాడు షాడో. బెల్ మోగగానే అందరితోపాటు హాల్లోకి వచ్చాడు. మరో మూడు పెగ్గుల విస్కీని సిప్ చేస్తూ ఒక మూలగా కూర్చున్నాడు.

ఉన్నట్లుండి హాలు ముఖద్వారం దగ్గిర కలకలం విన వచ్చింది. గాంగ్ అనుచరుల అభివాదాలు అందుకుంటూ వయ్యారంగా లోనికి వచ్చింది సుమిత్ర. అంత వరకూ మరొక మూలగా కూర్చుని విస్కీ చప్పరిస్తున్న జీవన్ ముఖం ఆమెను చూడగానే ఎలక్ట్రిక్ లైట్‌లా ప్రకాశవంతమయింది.

"హాయ్! సుమీ!!" అంటూ ఎదురువెళ్ళి భుజాల చుట్టూ చేతులు చుట్టి తన టేబిల్ దగ్గిరికి తీసుకుపోయాడు.

ఒక అనుచరుడు అందించిన విస్కీ గ్లాసు తీసుకుంటూ చుట్టూ చూపిందామె. షాడోను చూడగానే నొసలు విరిచి ముఖం పక్కకు తిప్పుకుంది. షాడో కడుపులోకి పోయిన



విస్కీ పని చేయటం ప్రారంభించింది. ఆమె తననలా చూసి తల తిప్పుకోవటం నామర్దా అనిపించింది. అయినా వివేకం అతని వెన్నుతట్టింది. ఆఫ్టరాల్ ఒక డాన్సర్! అందులోనూ ఒక గాంగ్‌తో చేరి వళ్ళు అమ్ముకొని జీవిస్తున్న మనిషి!!

నెమ్మదిగా హాల్లో గోడలకు అమర్చివున్న లౌడ్‌స్పీకర్స్ పని చేయటం ప్రారంభించాయి. చక్కటి మ్యూజిక్ వినిపించటం మొదలయింది.

విస్కీ మత్తులో కొందరు ఆ మ్యూజిక్‌కి అనుగుణంగా అడుగులు వేయసాగారు. క్రమంగా అనుచరులందరూ గంతులు వేసే పరిస్థితిలోకి వచ్చారు.

ఎప్పుడో వచ్చాడు బాస్- ఒక పక్కగా నిలబడి చిరునవ్వుతో వారి గంతుల్ని చూస్తూ నిలబడి వున్నాడు.

సుమిత్ర-జీవన్ కలిసి స్టెప్స్ వేస్తున్నారు. షాడో మెదడు విస్కీ మత్తులో పడి రౌండ్లు కొడుతున్నది. డాన్స్ చేయాలన్న కోరికను బలవంతంగా బిగపట్టుకొని లేచి చల్లగా బయటికి వచ్చాడు.

చల్లటి గాలి వీస్తున్నది. మబ్బుల చాటు నుంచి మసక వెన్నెల కురిపిస్తున్నాడు కృష్ణపక్ష చంద్రుడు.

నెమ్మదిగా కొండగుట్ట వైపు అడుగులు వేయసాగాడు షాడో. ఆ ప్రాంతాల్లోనే తన వారు ఎవరో ఒకరు కాచుకొని వుంటారు. పరిస్థితుల్ని వారికి వివరిస్తే కాస్త మనశ్శాంతిగా వుంటుంది.

కొండ గుట్ట మరో వంద అడుగుల దూరంలో వుంద

నగా....ఉన్నట్లుండి ఒక పొదచాటు నుంచి "ఎవరది.... ఆగండి" అన్నమాట వినిపించింది.

ఎక్కడి వాడక్కడ రాతిబొమ్మలా నిలబడి పోయాడు షాడో. ముందు రైఫిల్ని గురిపెట్టిన వ్యక్తి ఒకడు ప్రత్యక్షమయ్యాడు.

"చల్లగాలి సేవించడానికి బయలుదేరావా రాజా!" అంటూ వెనుకనుంచి వినిపించింది బాస్ కంఠం.

* * *

షాడో లోయ ముఖద్వారం దగ్గిరికి రావటం గమనించాడు వాసు ఆ ప్రదేశంలోనే కాపలావున్న అనుచరుల్ని కూడా చూస్తూనే వున్నాడు షాడో వారిని దాటి రావటం వీలుపడుతుందో లేదో అనుకుంటూ చల్లగా ముందుకు జరగటం ప్రారంభించాడు-ఎదురు వెళ్ళి కలుసుకుందామనే అభిప్రాయంతో.

నాలుగు అడుగులుకూడా వెళ్ళకముందే-షాడో ఆగిపోవటం అతనికి కనిపించింది. ఇద్దరు వ్యక్తులు అతన్ని నిలబెట్టటం చూసి....యిక అప్పట్లో షాడోని కలుసుకునే అవకాశం దొరకదని గ్రహించాడు.

ఆ విషయాన్ని మిగిలినవారికి తెలియ చేయటం తప్ప వేరు దారి లేదు. మెల్లిగా వెనుతిరిగి కంకరరోడ్డు మీదికి వెళ్ళాడు.

# 8

"విస్కీ కొంచెం ఎక్కువగా పుచ్చుకున్నాను బాస్. మత్తు వదలాలంటే కాస్త చల్లగాలిలో తిరగక



తప్పదు" ముద్ద మాటలతో తను అటు వచ్చిన కారణాన్ని వివరించాడు షాడో.

నిజంగానే అతని శరీరం తూలుతున్నది. మాటలు గజిబిజిగా వస్తున్నాయి. "విస్కీ ఎక్కువయితే నిద్రపో. యిలా బయటికి రాకూడదు" అంటూ అతనిచేయి పట్టుకొని లోనికి తీసుకుపోయాడు బాస్.

అనుకున్న పని కాకపోయిందే అన్న తిక్క షాడో మత్తును మరింత హెచ్చించింది. హాల్లోకి పోగానే మరో రెండు పెగ్గుల విస్కీని పుచ్చుకున్నాడు.

డాన్స్ చేస్తున్న వారందరూ అలసిపోయి....ఎవరి స్థానాల్లో వారు కూర్చున్నారు.

విస్కీ గ్లాసును ఖాళీచేసి రికార్డులు వేస్తున్న వ్యక్తి దగ్గిరికి పోయాడు షాడో. రికార్డులున్న అలమరాలో వెతికి ఒక రికార్డును అతనికి అందించాడు.

మెక్సికో దేశంలో పేరు పొందిన డాన్సింగ్ బిట్ అది. ఎంతో నేర్పువుంటేగాని ఆ మ్యూజిక్ కి అడుగులు వేయటం కుదరదు.

గిటార్ మోతలతో స్టార్ట్ అయింది మ్యూజిక్. పెద్దగా యీలవేసి గిర్రున తిరుగుతూ హాలు మధ్యకు వచ్చాడు షాడో. బాస్‌తోపాటు అందరూ ఆశ్చర్యంగా చూడటం మొదలుపెట్టారు. అటువంటి డాన్స్.... పేరు వినటమేగాని ప్రత్యక్షంగా చూడటం వారికి అదే ప్రథమం.

వేసిన అడుగు వేయకుండా....ఎగిరి గంతులు వేశాడు

షాడో. శరీరమంతా చెమటలతో నిండిపోయింది. విస్కీ
మత్తు సగం దిగిపోయింది.

రికార్డు అయిపోయింది. జీవన్‌తో కూర్చుని వున్న
సుమిత్ర చటాలున లేచి షాడోని సమీపించింది.

"రాజూ! హౌ ఎబౌట్ ఎ డాన్స్ విత్ మీ?" అ
అడిగింది. ఈసారి ఆ కళ్ళల్లో అతనంటే నిర్లక్ష్యం క
పించటంలేదు. గౌరవం కొట్ట వచ్చినట్లు తెలుస్తున్నది.

విస్కీ మత్తు దిగిపోయిన షాడో రెండు క్షణాలు త
పటాయించాడు. కాని తనవైపు కోరగా చూస్తున్న జీవన్‌
గమనించగానే అతనిలో నిర్లక్ష్య భావం తల ఎత్తింది.

మ్యూజిక్ మొదలుకాగానే సుమిత్ర చేయి అందుకొ
డాన్స్ ప్రారంభించాడు.

"నీ గురించి విని....మామూలు దొంగవనే అ
కున్నాను. ఎక్సలెంట్ డాన్సర్‌వి అనుకోనేలేదు" మెచ్చు
కుంటున్నది సుమిత్ర.

షాడో చూపులన్నీ జీవన్ మీదే వున్నాయి. గ్లాసుమీ
గ్లాసుగా విస్కీ ఎక్కిస్తున్నాడతను. గ్లాసుగ్లాసుకూ కైపు
నషాళానికి ఎక్కుతున్నది.

హాలు చుట్టూ ఒక రౌండ్ కొట్టి....అతని టేబి
సమీపంలోకి వెళ్ళారు షాడో సుమిత్రలు.

జీవన్ చేతిలోనిగ్లాసు ఎగిరి గోడకుగుద్దుకొని ముక్క
ముక్కలై పోయింది.

పళ్ళు కొరుకుతూ వచ్చి షాడోమీద కలియబడ్డాడు
"యూ బ్లడీ రోగ్....ఏదోలే అని వెంట తీసుకువస్తే



గాంగ్‌లో చేర్పిస్తే.... నాకే ద్రోహం తలపెడతావా? ఇడి
యట్" అని అరుస్తూ షాడో గుండెలమీద పడ్డాడు

రెండు దెబ్బలను ఓర్చుకున్నాడు షాడో. ఎవరయినా
వచ్చి విడతీస్తారేమో అని చూశాడు. వింతగా చూడడం
తప్పించి ఎవరూ ముందుకు రావటం లేదు. అడ్డు పడ
బోయిన సుమిత్ర జీవన్ చేతి విసురుకు అవల పడింది.

మూడవ దెబ్బ షాడో పెదిమలమీద పడింది. పెదిమ
తెగి రక్తం నోటికి వుప్పగా తగిలింది. షాడో సహనం
ఆ దెబ్బతో గాలికి ఎగిరిపోయింది.

పిడికిలి బిగించి బలమంతా వుపయోగించి జీవన్ గడ్డం
మీద గుద్దాడు. జీవన్ తల ఆ దెబ్బకు గిర్రున తిరిగింది.
ఎగిరి మూడు అడుగుల దూరంలో పడ్డాడు

పడిన మరుక్షణం పాంటులోవున్న పిస్టల్‌ని బయటికి
తీశాడు.

కుడికాలు వెనక్కి వంచి చేతిని కిందికి దించాడు షాడో.
వేళ్ళకు అందిన డాగర్‌ని చర్రున బయటికిలాగి విసర
టానికి చేయి జాచాడు.

"రాజూ!" ఖంగుమంటూ వినవచ్చింది బాస్ కంఠం.
ఒక్క గంతులోవచ్చి వారిద్దరి మధ్యా నిలబడ్డాడు.

"ఆయుధాలు తీసేయండి. ఊం!" అని గర్జించాడు.
జీవన్ పిస్టల్‌ని జేబులో పెట్టుకున్నాడు. ఆ తరువాతనే
డాగర్‌ని కిందికి దించాడు షాడో.

"నా స్థావరంలో యిటువంటి పోట్లాటలు జరుగ

కూడదు. మీ ప్రవర్తనకు సంజాయిషీ ఏమిటి?" కోపంగా ప్రశ్నించాడు బాస్.

"అతన్నే అడగండి" నిర్లక్ష్యంగా సమాధానం యిచ్చాడు షాడో పనామా వెలిగించుకుంటూ.

సంజాయిషీ ఏమిటో బాస్‌కి తెలుసు. తప్పు ఎవరిదో అందరికీ కనిపించింది.

"జీవన్.... చిన్నపిల్లడిలా ప్రవర్తించటం బాగోలేదు. రాజుకు క్షమాపణ చెప్పుకో" ఆజ్ఞాపించాడు జీవన్ వంక చూస్తూ.

తల వంచుకొని లేచాడు జీవన్. షాడోని సమీపించి కరచాలనం చేశాడు, "క్షమించు రాజూ!" అంటూ ఆ మాటలే అందరికీ వినిపించాయి. పెదవుల కదలిక కనిపించకుండా, "రాజూ.... సుమిత్ర నా సొత్తు. ఆమె సమీపంలోకి వెళ్ళావంటే నువ్వో నేనో తేల్చుకోవాల్సి వస్తుంది. జాగ్రత్త" అని హెచ్చరించటం ఎవరికీ వినిపించలేదు.

విస్కీ తాగి లేనిపోని గొడవలు నెత్తికి తెచ్చుకోవటం జరిగిందే అని ఆలోచిస్తూ భారంగా తన గదికి చేరుకున్నాడు షాడో.

* * *

"ఇదీ డెక్కన్ బాంక్ నారాయణగూడా బ్రాంచి. మూడు అంతస్తుల కాంక్రీటు భవనం. గేటు ముందు డబుల్ బారెల్స్‌వున్న పాతకాలం తుపాకీ పట్టుకొని వుంటాడు వాచ్‌మన్. తుపాకీలో తూటాలు వుండవు. అతని మెడలో



వ్రేలాడుతున్న బెల్టుకు ఆరుతూటాలు అమర్చివుంటాయి. ఎంతో కాలంగా కదిలించకపోవటంవల్ల.... అవసరంవస్తే వాటిని బయటకు తీయటానికి, తుపాకీలో దట్టించటానికి రెండు నిముషాలు వ్యవధి ఖచ్చితంగా కావాలి.

రేపు వుదయం పదిగంటలకు మనం రెండు అంబాసిడర్లలో అక్కడికి పోతాం. రాజు, జీవన్, మరో యిద్దరు కలిసి ఒక జీప్‌లో ముందు వెళతారు. పదిగంటలకు బాంకు తెరుస్తారు. ఏజెంట్ పదిగంటల పదిహేను నిముషాలకు వాల్టును ఓపెన్ చేస్తాడు. ఆ రోజుకు కావలసిన డబ్బును కాషియర్స్‌కి యిచ్చి పదీ యిరవై అయిదుకు వాల్టుమూస్తాడు. పదిన్నరకు కస్టమర్స్‌ని లోనికి రానిస్తారు. మనం పదిన్నర లోపుగానే మన పని పూర్తి చేసుకోవాలి" తన ప్లానును వివరిస్తూ టేబిల్ చుట్టూ కూర్చున్న వారివంక పరీక్షగా చూశాడు బాస్.

టేబిల్‌మీద పరిచిన బాంకు ప్లానును జాగ్రత్తగా చూస్తూ తలలు వూపారు వారందరూ.

"ఎనీ క్వశ్చన్స్?" ప్రశ్నించాడు బాస్.

ఎవరూ మాట్లాడలేదు. డ్రాయర్ లాగి అందులోవున్న పేపర్లను అందరికీ అందించాడు బాస్.

"మీరు చేయవలసిన పని అందులో క్లియర్‌గా వ్రాయబడి వుంది. బాగా చదువుకొని మననం చేసుకోండి. పొరపాటు జరిగితే ప్రాణాలు పోతాయి" హెచ్చరించి అందర్నీ పంపించేశాడు.

గదికి తిరిగి వచ్చి తను చేయవలసిన పనిని జాగ్రత్త
చూసుకున్నాడు షాడో. ఆ తరువాత కాగితాలకు అగ్గిపు
వెలిగించి మంట పెట్టి డస్ట్‌బిన్‌లో పడవేశాడు.

అతను ఆలోచన చేయవలసిన పని మీద లేదు.
వార్తను తనవారికి అందించాలి. ఎలా?

ఎంత ప్రయత్నించినా స్థావరందాటి వెళ్ళే అవకా
లభించక బోనులో పెట్టబడిన పెద్దపులిలా పచార్లు చే
ఆ రోజును వెళ్ళదీశాడు.

మరునాడు ఎనిమిది గంటలకే అందరూ రెడీఅయ్యా
జీవన్, సుమిత్ర షాడోలతోపాటు మరో యిద్దరు అ
చరులు ముందు బయలుదేరిన జీప్ ఎక్కారు.

కొండ గుట్ట దాటుతున్న సమయంలో చుట్టూ చూ
షాడో. ఎవరూ కనిపించలేదు. ఎలా కనిపిస్తారు' వస్తు
కార్లను చూపి బండరాళ్ళ చాటుకు చేరుకొని వుంటే!

పదిగంటలకు ఐదు నిముషాల వ్యవధి వుంది అ
నారాయణగూడా డెక్కన్ బాంకు అవరణ ముందు ఆగి
జీప్.

"థోడీ దేర్ వెయిట్ కర్నా సాబ్....ఏజెంట్ సా
అబీ తక్ ఆయానై!" వరండావైపు చూపిస్తూ అన్నా
వాచ్‌మన్.

అనుచరులనిద్దర్నీ అతని దగ్గరవదిలి వరండాలోవు
కుర్చీలలో ఆసీనులైనారు సుమిత్ర షాడో జీవన్.
పదిగంటలకల్లా ప్రాంప్ట్‌గా వచ్చాడు ఏజెంట్.



రొకరుగా బాంకు వుద్యోగులు తమ సీట్లలోకి చేరుకుంటు
న్నారు.

పదీ పదిహేనుకు వాల్టు తలుపులు తెరువ బడ్డాయి.

అదే సమయంలో ఏజెంట్ గదిలోని టెలీఫోన్ గణ
గణా మ్రోగింది. అక్కడేవున్న ప్యూన్ రిసీవర్ అందు
కొని హడావుడిగా వాల్టు దగ్గిరికి పరిగెత్తాడు.

డబ్బు కట్టలున్న లాకర్సు తెరువబోతున్నాడు ఏజెంట్.

"సార్. అమ్మగారు ఫోన్ చేశారు. బేబీకి ఏదో
అయిందట....మిమ్మల్ని అర్జెంటుగా మాట్లాడమని అంటు
న్నారు."

ప్యూను మాటలతో అతని తల తిరిగిపోయింది. వెంట
వచ్చిన హెడ్ కాషియర్‌కి చెప్పి గబగబా తన ఆఫీసులోకి
పరుగుతీశాడు.

కుర్చీల్లో కూర్చున్న షాడో జీవన్‌లు లేచి నిలబడ్డారు.
సుమిత్ర వరండా చివరికి పోయి, వాచ్‌మన్‌కి సైగ
చేసింది.

అయోమయంగా చూస్తూ రెండు అడుగులు అటు
వేశాడు వాచ్‌మన్. మరుక్షణం వెనుక నుంచి అతని తల
మీద పిడుగులాంటి దెబ్బ పడింది. వెనుకనేవున్న అనుచ
రుల్లో ఒకరు అతన్ని లోపలకు మోసుకుపోయాడు.
రెండవ వ్యక్తి తుపాకీని పట్టుకొని తలుపులు మూసి నిల
బడ్డాడు—వచ్చిన వారిని కొద్దిసేపు ఆగమని చెప్పటానికి.
వెంటనే రివాల్వర్లు పట్టుకొని బాంకు ఆఫీసులోకి

అడుగుపెట్టాడు షాడో, జీవన్, సుమిత్రలు. వాచ్‌మన్‌ని ఒక పక్కగా పడుకోబెట్టి కాన్వాస్ సంచిలను విదిలిస్తూ వారిని అనుసరించాడు మొదటి అనుచరుడు.

సుమిత్ర ఏజెంట్ గదిలోకి వెళ్ళింది. "హల్లో! హల్లో!" అని అరుస్తున్నాడతను. తెరిచిన నోరు తెరిచినట్లుగా వుండగానే తలమీద పడిన దెబ్బలతో స్పృహ తప్పి పడిపోయాడు

చకచకా టెలీఫోన్ కనెక్షన్స్ అన్నిటినీ వూడపీకేసి బయటికి వచ్చింది సుమిత్ర.

జీవన్ బాంకు ఎంప్లాయీస్ అందర్నీ కవర్ చేస్తున్నాడు. కదిలితే ప్రాణాలు తీస్తామని బెదిరిస్తున్నాడు.

వాల్టులోకి వెళ్ళాడు షాడో. అలవాటు వున్న చేతులు అతి సులభంగా డబ్బువున్న లాకర్లను తెరిచాయి. ఆ కట్టలన్నిటినీ కాన్వాస్ సంచీలో మూట కట్టుకొని బయటికి పరుగుతీశాడు మొదటి అనుచరుడు.

తాపీగా వాల్టు తలుపులు మూసి తాళం చెవులు కాషియర్ చేతికి అందించి సిగిరెట్ వెలిగించుకుంటూ బయటికి వచ్చాడు షాడో. తరువాత సుమిత్ర—ఆ వెనుక జీవన్ భవనం వెలుపలికి పరిగెత్తుకు వచ్చారు.

జీప్ కదులుతున్నది. వెనుకవున్న రెండు అంబాసిడర్లు పక్కకు తిరుగుతున్నాయి.

జీవన్ ద్వారం దాటగానే తేరుకున్నారు బాంకు గార్డ్ గన్నులు. అరిచి కేకలు పెట్టసాగారు.



ఎగిరి జీపులోకి దూకాడు జీవన్. అతని భుజం షాడో వీపుకు బలంగా గుద్దుకుంది. తూలి ముందుకు పడ్డాడు షాడో అదే సమయంలో జీప్ వేగంగా ముందుకు దూకింది.

షాడో పట్టుజారి జీప్‌లోనుంచి కిందపడ్డాడు.

"పకడో... చోర్....చోర్....పకడో...." బాంకులోనుంచి బయటికి వచ్చిన ఒకరిద్దరు వ్యక్తులు హై పిచ్‌లో అరిచారు.

క్రింద పడిన మరుక్షణం స్ప్రింగులా లేచి నిలబడ్డాడు షాడో. శరవేగంతో కదిలి ఎగిరి జీప్ వెనుక భాగాన్ని చేజిక్కించుకున్నాడు. అప్పటికీ అతని పరిస్థితి ప్రమాదకరంగానే వున్నది. సుమిత్ర చేయి అందీయకపోతే మళ్ళీ కిందపడి వుండే వాడే.

ఏమీ తెలియనట్లు ముందుకే చూస్తున్నాడు జీవన్. షాడో కనుబొమ్మలు ముడిపడ్డాయి.

## 9

"షహభాష్ రాజా! నీ చాతుర్యం మీద నాకు నమ్మకం కుదిరింది. ఎన్నోసార్లు చోరీలు చేశాం. ఇంత పర్ఫెక్ట్‌గా ఏనాడూ పని పూర్తి కాలేదు. కమాన్ టేక్ యువర్ షేర్. ఇందులో నీ పాత్ర ఏమంత పెద్దది కాకపోయినా నీకు మాట్లాడుకున్నంతా యిస్తున్నాను" పెద్ద బండిల్‌ని షాడోకి అందించాడు బాస్. మిగిలిన వారందరికీ చిన్నచిన్న పాకెట్లు యిచ్చాడు.

గదికి తిరిగివచ్చి బండిల్‌ని టేబిల్‌మీద పెట్టాడు షాడో మొత్తం ముప్పై లక్షల రూపాయలు దొంగిలించట జరిగింది. అందులో సగభాగం శాతం తన దగ్గిర వుం దాన్ని బయటకు పంపాలి. మిగిలిన డబ్బును కూ చేజిక్కించుకునే మార్గం ఆలోచించాలి.

ఎలా? కదలటానికి వీలులేని పరిస్థితి!!!

నిద్రపట్టక పక్కమీద పొరలాడుతూ పన్నెండు గంట వరకూ జాగారం చేశాడు స్థావరం సద్దుమణిగిం అందరూ ఎవరి గదులకు వారు చేరుకున్నారు.

అలమరాలో వున్న విస్కీబాటిల్‌ని అందుకొని రెం పెగ్గులు బిగించాడు షాడో. నెమ్మదిగా నిద్రాదేవత అత వంక చూడటం ప్రారంభించింది.

నిద్ర పట్టబోతున్న సమయంలో చిన్న పలుకురా సూటిగా వచ్చి ముఖంమీద పడటంతో ఉలిక్కిపడి లే కూర్చున్నాడు. వెంటనే మరొకరాయి వచ్చి మీదపడింది. ఆశ్చర్యంగా కిటికీవంక చూశాడు.

"అయ్యగారు. కొంచెం యిలా వస్తారా?" రహస్యంగా పిలిచింది ఒక కంఠం. షాడో నిద్రమత్తు ఎక్కడిదక్కడ ఎగిరిపోయింది. ఒక్క గంతులో కిటికీ దగ్గిరికి వెళ్ళాడు.

బయట నిలబడి వుంది బిందు. ఎంతో సేపటి నుం నిలబడి వున్నట్లు వాడిపోయింది ఆమె ముఖం.

"నిన్న ఉదయంనుంచీ నీకోసం ఎదురుచూస్తున్నాను మీరు బయటికి వెళ్ళే సంరంభంలో కాపలావాళ్ళ కళ్ళుకప్పి



లోయలోకి వచ్చాను. తిరిగి బయటపడే మార్గం కనిపించటం లేదు" మెల్లిగా చెప్పింది.

"తినటానికి ఏమైనా వెంట తెచ్చుకున్నావా?" ఆందోళనగా అడిగాడు షాడో.

తల వూపిందామె. ఆ వూపటంలోనే అర్థం చేసుకున్నాడు. తిండీ తిప్పలు లేకుండా ముప్పై ఆరు గంటల్నించీ పడిగాపులు పడుతున్నది.

"యూ వెయిట్ అండర్ ది ట్రీస్. నేను యిప్పుడే వచ్చేస్తాను" కిటికీ తలుపులుమూసి మెల్లిగా హాల్లోకి వచ్చాడు షాడో.

కౌంటర్ క్లీన్ చేసుకుంటున్నారు. "ఆకలి వేస్తోంది" అని సాకుచెప్పి నాలుగు బిస్కట్ పాకెట్లు తీసుకున్నాడు. గదికివచ్చి వాటర్‌జగ్ వెంటబెట్టుకొని చల్లగా వరండాదాటి పొదల్లో ప్రవేశించాడు.

ఒక పొదచాటున కూర్చుని వుంది బిందు. "రాజూ!" అంటూ ఆతని కౌగిలిలోకి చేరింది.

"తిండీ తిప్పలు లేకుండా డిటెక్షన్ చేయకూడదు. రానురాను నీకు మతిపోతోంది. ముందు యివి తిను" అంటూ బిస్కట్ పాకెట్లు అందించాడు షాడో.

"బిందూ....పరిస్థితులు ఏమంత ఫేవరబుల్‌గా లేవు. మనవాళ్ళను కొంచెం హుషార్‌గా వుండమని చెప్పు. ఎప్పుడో పెద్దప్రోగ్రాం వేస్తాడు బాస్. అదే మనకు దొరికే అవకాశం. అందర్నీ పట్టించేయాలి. ముందు యీ డబ్బును

పోలీసులకు అందచేసే మార్గం చూడండి" అంటూ తన తాలూకు వచ్చిన బండిల్‌ని బిందు వడిలో పెట్టాడు.

బిస్కట్ పాకెట్లు ఖాళీ చేసి - జగ్‌లో వున్న నీటితో దాహం తీర్చుకుంది బిందు.

"ఆల్‌రైట్ సర్. మరి నేను యిక్కడినుంచి బయట పడటం ఎలా?" అన్నది.

రెండు క్షణాలు ఆలోచించి భవనం ముందున్న అంబాసిడర్లవైపు చూపించాడు షాడో.

అర్థం చేసుకుంది బిందు. "ఓ. కే. గురువుగారూ. మరి వస్తాను" అంటూ బండిల్‌తో అటు వెళ్ళిపోయింది. షాడో పెదిమలను మృదువుగా చుంబించి.

వరండా నీడలో నిలబడి ఆమె ఒక అంబాసిడర్ డిక్కీలో దాగుకోవటం గమనించాడు షాడో.

తెల్లవారి తొమ్మిది గంటలకు కదిలి, లోయ దాటింది అంబాసిడర్. క్లబ్‌నుంచి సుమిత్రను తీసుకు రావటానికి వెళుతున్నది. లోపల వున్న బిందు హాయిగా నిట్టూర్చి సర్దుకొని కూర్చున్నది.

షాడో రాత్రంతా నిద్రలేకుండా వరండాలోనే కూర్చుని ఆమెకు కాపలా కాశాడన్న సంగతి ఆమెకు తెలియదు.

* * *

"నాన్సెన్స్! దొంగలు వాళ్ళే అని తెలుసు. స్థావరం ఎక్కడ వుందో తెలుసు. ఇన్ని విషయాలు తెలిసి గూడా, యింకా ఆగటం అనవసరం. వెంటనే వెళ్ళి రెయిడ్ చేస్తాం. అందర్నీ కట్టగట్టి పట్టుకుంటాం."



గదిలో పచార్లు చేస్తున్న హైద్రాబాద్ ఐ. జి. పి. దృఢస్వరంతో అన్నాడు. ఒకపక్కగా డెక్కన్ బాంక్ అధికారులు బిందు తెచ్చిన నోట్లను తనిఖీ చేసుకుంటున్నారు.

టేబిల్ ముందు కూర్చున్న ముఖేష్, శ్రీకర్, బిందు, వాసులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

"అదికాదు ఐ. జి. పి. సాబ్. వారిలో మా సహచరుడు ఒకడువున్నాడు. వానిని పటించటమే మా ధ్యేయం. మీరు త్వరపడకుండా మేం చెప్పినట్లు చేస్తే—"

ముఖేష్ మాటలు మధ్యలోనే ఆగి పోయాయి. "మిస్టర్! అసలు మీరు ఎవరు? మీకు యీ దొంగలతో ఏమిటి సంబంధం?" కరుకుగా అడిగాడు హైద్రాబాద్ పోలీసు కమీషనర్.

నిస్సహాయంగా భుజాలు ఎగురవేశాడు ముఖేష్. తాము అఫీషియల్‌గా రాలేదు. తమ అధికారాలు చెల్లవు. యిది షాడో పర్సనల్ వ్యవహారం. అయ్యా, బాబూ అని ఎలాగోలా పనిని సానుకూల పరుచుకోవాలి. వేరేదారి లేదు.

"సాబ్. వీరి దొంగతనాల మూలంగా మా బంధువులు చాలా నష్టపోయారు. మేము ఢిల్లీలో ఒక ప్రయివేట్ డిటెక్టివ్ ఏజెన్సీ నడుపుకుంటూ వుంటాం. మా బంధువుల కోరికమీద పరిశోధించటానికి వచ్చాం" జాగ్రత్తగా కథ అల్లాడు శ్రీకర్.

కనుబొమ్మలు ముడిచి సీరియస్‌గా చూస్తూ పక్క గది

లోకి వెళ్ళి ఢిల్లీకి లైట్నింగ్ కాల్ ఒకటి బుక్ చేశాడు కమీషనర్.

"భారత్ డిటెక్టివ్ ఏజెన్సీ....సుల్తాన్ నగర్....ఫస్ట్ క్రాస్‌స్ట్రీట్" ఆ గది ద్వారానికి దగ్గిరిగా కూర్చున్న వాసు గట్టిగా అరిచి చెప్పాడు.

రెండు నిముషాల్లో కమీషనర్‌గారి కాల్ మెచ్యూర్ అయింది. ఢిల్లీ పోలీస్ కంట్రోల్ రూమ్ అధికారులకి ఆ అడ్రస్ చెప్పి విచారించమని అడిగాడు.

అందుకు ఎంతో వ్యవధి అక్కరలేక పోయింది. ఆ పేరు వినగానే వెంటనే జవాబు యిచ్చింది ఆ టెలిఫోన్ ఆపరేటర్.

"సార్....వెరీ కాపబుల్ ఏజెన్సీ సార్....సమర్థులే కాదు....గవర్నమెంట్‌లో మంచి యిన్ఫ్లుయెన్స్‌వున్న వ్యక్తులు ఆ డిటెక్టివ్‌లు."

కమీషనర్ ముఖంలో రక్తం చుక్కగూడా లేక పోయింది. ముఖం ముడుచుకొని తిరిగివచ్చి మౌనంగా ఒక ప్రక్కన నిలబడ్డాడు.

బాంక్ అధికారులు తమ పరిశీలన ముగించి డబ్బును కట్టలు కట్టుకున్నారు.

ఆ డబ్బు అంతకు ముందు రోజున దొంగిలించ బడిందే నని నికరంగా తెలియటంతో ఐ. జి. పి. ఆతృతకు అంత లేకపోయింది.

"ఐయామ్ సారీ జంటిల్మన్....రెయిడ్ చేయటం



తప్పనిసరి. మిగిలిన డబ్బు చేతులు మారకుండా పట్టుకో వాలి" అంటూ అప్పటికప్పుడు ప్రియారిటీ ఆర్డర్లను పాస్ చేశాడు.

ముఖేష్, బిందు, శ్రీకర్, వాసులు మౌనంగా బయటికి వచ్చి నిలబడ్డారు. వారి కళ్ళముందే నాలుగు వాన్‌ల నిండా రిజర్వ్ పోలీసు దళం లంగర్‌హౌస్ వైపు దూసుకు పోయింది.

"వీళ్ళకు దొంగలుకాదు....వాళ్ళు తిని పారేసిన విస్తరాకులు కూడా దొరకవు" కోపంగా కామెంట్ చేశాడు శ్రీకర్.

"మనం వెంటనే యిక్కడినుంచి వెళ్ళిపోవటంమంచిది. అక్కడ కథ అడ్డంతిరిగితే....వచ్చి మళ్ళీ మనమీద పడి గొడవచేస్తారు" హెచ్చరించాడు వాసు.

ఆ మాట మిగిలిన వారికి నచ్చింది. చల్లగా స్టేషన్ ఆవరణదాటి దూరంగా తప్పుకున్నారు.

# 10

"ఫ్రెండ్స్....ఎల్లుండి మరొక కార్యక్రమాన్ని మీకు తెలియచేస్తాను. అందరూ సిద్ధంగా వుండండి. ఈ రెండు రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోండి. ఈసారి పని పూర్తికాగానే హైద్రాబాద్‌నుంచి మకాం మార్చ బోతున్నాం."

హాల్లోవున్న వారందరికీ వినిపించిన మాటలవి— మైకులో.

పెద్ద పెట్టున హర్షధ్వానాలుచేశారు అందరూ. కౌంటర్ మీది విస్కీ బాటిల్స్‌కి గిరాకీ పెరిగింది.

పనామా వెలిగించి గట్టిగా రెండు దమ్ములు లాగి నలిపి అవతలికి విసిరేశాడు షాడో.

తను జాగ్రత్త పడవలసిన సమయం ఏతెంచింది. త్వరపడాలి. బాస్ గదికివెళ్ళి తలుపుతట్టాడు.

"కమిన్" అని వినిపించింది.

"ఓహ్! రాజూ! కమాన్....నేనే పిలిపిద్దామని అను కుంటున్నాను. ఈసారి మన ప్రోగ్రాం అంతా నీ మీద అధారపడి వుంటుంది. రేపటినుంచీ నీకు స్పెషల్‌గా అన్ని విషయాలు వివరించి చెప్తాను" షాడోని చూడగానే కూర్చో మని కుర్చీ చూపిస్తూ అన్నాడు బాస్.

తలవూపి అలాగే నిలబడ్డాడు షాడో. టేబిల్ మీద వున్న కాగితాలను చూస్తూ ఎందుకో తల ఎత్తాడు బాస్. షాడో యింకా అక్కడే నిలబడి వుండటంచూపి ఏమి టన్నట్లు కనుబొమ్మలు ఎగురవేశాడు.

"బాస్! బయటికివెళ్ళి చాలా రోజులు అయింది. ఓ రెండు రోజులు సరదాగా తిరిగి వస్తాను" మెల్లిగా అన్నాడు షాడో.

చేతిలోవున్న కలం పక్కనపెట్టి షాడో కళ్ళల్లోకి సూటిగా చూశాడు బాస్.



"సరదాగా తిరగటం అంటే....ఏమిటి? నువ్వు ఏమేమి చెయ్యదలుచుకున్నావో వివరంగా చెప్పు."

అతి వేగంగా ఆలోచించాడు షాడో. తను మరొకరితో మాట్లాడటం ఎవరైనా చూసినా....అనుమానించటానికి అవకాశం వుండకూడదు.

"ఏం చేస్తాను బాస్? ఓ రెండు సినిమాలు చూసి....ఆ రాత్రికీ...." అంటూ నవ్వేశాడు.

అర్థంకాక క్షణంపాటు సీరియస్‌గా చూశాడు బాస్. మరుక్షణం అర్థం అయింది. పెద్దగా నవ్వేశాడు తనుకూడా.

"ఆల్‌రైట్ రాజూ....ఐ విల్ లుక్ యిన్ టుది మాటర్. ఆలోచించి ఏర్పాట్లు చేస్తాను." అంటూ మళ్ళీ కాగితాలలో తల దూర్చాడు.

తేలికగా నిట్టూర్చి వెనుతిరిగాడు షాడో. అదే సమ యంలో చెవులు చిల్లులుపడేటట్లు మ్రోగటం ప్రారంభిం చింది ఒక అలారం. స్థావరపు గోడలమీద నున్న ఎర్ర బల్బులు అన్నీ వరుసపెట్టి వెలిగాయి.

ఆయాసంతో వగరుస్తూ పరుగు పరుగున లోనికి వచ్చి పడ్డారు నలుగురు వ్యక్తులు. కొండగుట్టల మీద కాపలా వున్న జట్టులోని వారు.

"బాస్! ప్రమాదం... పోలీసులు మన స్థావరాన్ని సమీపిస్తున్నారు" అని రిపోర్టు చేశారు.

బాస్ ముఖం గంభీరంగా తయారైంది. "ఎవ్రీబడీ

గెట్ రెడీ....కాంప్ బీ కి వెళ్ళిపోవాలి....ఏర్పాట్లు రెండు నిముషాల్లో ముగించాలి" అని ఆర్డర్స్ ఇచ్చాడు.

నిముషాల మీద స్థావరంలోని సామానంతా కార్ల లోకి మార్చబడింది. పోలీసులు లోయలోకి వచ్చేసరికి లోయ వెనుకవున్న కొండదారి మీదుగా అవతలికి దాటుకున్నాయి గాంగ్ వాహనాలన్నీ. అనుసరించబోయిన పోలీసులు.... హఠాత్తుగా ఆ దారిలో ఏర్పడిన ప్రేలుళ్ళకు బెదిరి వెనుకంజ వేశారు.

కొండగుట్టలు కదిలిపోయేటట్లు సంభవించాయి ప్రేలుళ్ళు. బండరాళ్ళు అడ్డంపడి దారి శాశ్వతంగా మూసుకుపోయింది.

పోలీసుల కళ్ళు కప్పి బాస్ కాంప్ బీ కి సురక్షితంగా చేరుకున్నాడు.

* * *

"రాజూ! కమాన్....ఈ రోజు నాకు ఎస్కార్టుగా నిన్ను తీసుకు వెళ్ళమన్నాడు బాస్" ట్రిమ్‌గా అలంకరించుకొని షాడోని నిద్రలేపింది సుమిత్ర.

ఆవలిస్తూ లేచి కూర్చున్నాడు షాడో. స్థావరం మార్చి రెండురోజులు అయింది. కొత్తచోటులో రక్షణ ఏర్పాట్లు చేసుకోవటంలో బిజీగా వుండిపోయారు అందరూ. రెండు రోజుల్లో చెప్తానన్న ప్రోగ్రాం....మరో రెండు రోజులకు వాయిదా వేశాడు బాస్. ఆ సమయంలో తన విషయం కదిలిస్తే మొదటికే మోసం వస్తుందనే తలంపుతో మౌనంగా



వుండిపోయాడు షాడో. సాఫీగా నడుస్తున్న కథ....పోలీసుల రాకతో చిక్కుపడింది. ఎందుకలా జరిగింది? ఎవరి మూలంగా ఆ పొరపాటు సంభవించింది?

"కమాన్ రాజూ! టైం అయిపోతోంది" సుమిత్ర మరొకసారి హెచ్చరించటంతో వళ్ళు విరుచుకుంటూ లేచి డ్రస్ చేసుకున్నాడు,

అంబాసిడర్ దగ్గిరే నిలబడివున్నాడు జీవన్. షాడోను చూడగానే ముఖం చిట్లించాడు.

"జీవన్! బాస్ ఆర్డర్స్....నీకు యీ రోజు రెస్ట్" నవ్వుతూ కారు ఎక్కింది సుమిత్ర. షాడో స్టీరింగ్ తీసుకున్నాడు. సుమిత్ర డైరక్షన్స్ చెపుతుండగా కొండగుట్టలలో నుంచి బయటికి వచ్చి, సీబర్డ్‌క్లబ్ వైపు పోనిచ్చాడు.

* * *

"అనుకున్నంత పనీ అయింది ఐ. జీ. పి అంతా గల్లంతు చేసుకొని తిరిగివచ్చాడు" నీరసంగా కుర్చీలో కూలబడుతూ చెప్పాడు ముఖేష్.

సీతారామ్ భార్యకు వంటలో సాయంచేస్తున్న బిందు చేస్తున్న పనిని వదిలి పమిటచెంగుతో చేయి తుడుచుకుంటూ ముందు గదిలోకి వచ్చింది.

"శ్రీని లంగర్‌హౌస్ పంపాను. ఇంకా రాలేదు...." అంటుండగానే ముందు శ్రీకర్....అతని వెనుక సీతారామ్ లోనికి వచ్చారు.

"అంతా ఖాళీ సిస్టర్. గాంగ్ బంగ్లాను పాడుపెట్టి అద్ర

సులు మార్చేసింది" అలసటగా ముఖేష్ పక్కన కూర్చుంటూ రిపోర్టు చేశాడు శ్రీకర్.

"ఐ. జి. పి మనకోసం హైద్రాబాద్ అంతా గాలిం పిస్తున్నాడు. కంటబడితే గొడవే" హెచ్చరించాడు సీతారామ్.

"ఏం చేద్దాం ముఖేష్? ఇదంతా నా మూలంగా జరిగిం దని రాజు నా మీద విరుచుకుపడతాడు. పోలీసుల దగ్గిరికి వెళ్ళకుండా వున్నా బాగుండేది" బాధగా అన్నది బిందు.

"నాన్సెన్స్ బిందూ....ఇందులో నీ తప్పేం వుంది? పెద్ద మనుష్యులం మేం కూడా ఆ అయిడియా బాగుందని అన్నాంగా! తింటే అందరం కలిసే తిందాం తిట్లు. అందుకు ముందు ఆ శ్రీకృష్ణ పరమాత్మని పట్టుకోవాలి" సాలోచనగా అన్నాడు ముఖేష్.

"క్లబ్ దగ్గిర కాపేద్దాం. అంతకంటే మరో మార్గం లేదు" అంతవరకూ మౌనంగా వున్న వాసు సజెస్ట్ చేశాడు.

## 11

క్లబ్ ఆవరణను సమీపించగానే అంబాసిడర్‌ని స్లో చేశాడు షాడో. అతని దృష్టి అప్రయత్నంగా వాచ్ మన్‌కి పది అడుగుల దూరంలో కూర్చుని బూట్ పాలిష్ చేస్తున్న ఒక యువకుడి మీద పడింది.

చేస్తున్న పనిని ఆపి అంబాసిడర్ వంకే చూస్తున్న



దతను. నవ్వుకుంటూ కారును గేటు దాటించాడు షాడో. శ్రీకర్‌ని ఎన్ని మారువేషాలు వేసినా వెంటనే గుర్తుపట్ట వచ్చు. అన్నీ మారుస్తాడు కాని....ఆ టైట్ పాంట్లను మాత్రం వదిలిపెట్టడు. చిరిగి పీలికలైనా సరే....టైట్‌గానే వుండాలి.

బార్ రూమ్‌లోకి అడుగుపెట్టిన మరుక్షణం....చిత్తుగా తాగివున్న భారీ ఆకారం ఒకటి తూలుతూ వచ్చి అతన్ని గుద్దుకుంది. కోపంగా అతన్ని పక్కకుతోసి గాంబ్లింగ్ సెక్షన్‌లో అడుగుపెట్టాడు షాడో.

విస్కీ సిప్‌చేస్తూ ఒక యువకుడు పెద్దగా అరుస్తు న్నాడు అక్కడ.

"కమాన్ ఎవ్రీబడీ....ఈ రోజు నా పుట్టిన రోజు. నా హెల్త్‌కోసం మీరందరూ డ్రింక్స్ తీసుకోవాలి."

షాడో తన సమీపంలోకి రాగానే చటుక్కున అడ్డం వచ్చి ఒక గ్లాసును బలవంతంగా చేతికి అందించాడు.

మర్యాదకోసం తీసుకోక తప్పలేదు. గ్లాసు ఎత్తిన షాడో, కిందినుంచి కనిపించిన అక్షరాలను ఆసక్తిగా చూశాడు.

"బార్ రూమ్‌లో వాసు నీ జేబులో ఒక చీటీ పడ వేశాడు" నిర్లిప్తంగా గ్లాసును ఖాళీచేసి చీటిని మాత్రం చేతిలో మడుచుకొని ముందుకు అడుగువేశాడు షాడో.

డాన్సింగ్ హాల్లోకి వెళ్ళగానే సుమిత్ర తెరచాటుకు బయలుదేరింది. "రాజా....నా ప్రోగ్రాం అయిపోయేదాకా

ఇక్కడేవుండు. ఎక్కడికీ వెళ్ళకు" అని మాయం అయిపోయింది.

ఒక సోఫాలో కూర్చుని రెండు నిముషాలపాటు దీర్ఘంగా ఆలోచించాడు షాడో. తనవారిని కలుసుకోవాలి. తప్పదు. ముందు వారు వ్రాసిన దేమిటో చూడాలి.

జేబులో నుంచి చీటిని తీసి మడతలు వూడతీశాడు. మరుక్షణం అటు వస్తున్న ఒక వృద్ధుడు తూలి అతని మీద పడ్డాడు.

"మాఫ్ కర్నా....భాయీసాబ్....వళ్ళు తూలింది....క్షమించాలి" అంటూ లేచి అవతలికి వెళ్ళిపోయాడు.

సీతారామ్ అతను. మీదపడిన మరుక్షణం గుర్తించాడు షాడో. కాని అతను ఎందుకు పడ్డాడో....పడినవాడు తన చేతిలోని చీటీని ఎందుకు లాక్కుని వెళ్లాడో అర్థంకాక అయోమయంగా చుట్టూ చూశాడు.

టాయిలెట్ గదులకు వెళ్ళే మార్గంవైపు చూసి గతుక్కుమన్నాడు. అక్కడే గోడకు ఆనుకొని, అతని వంకే చూస్తున్నాడు జీవన్. చీటి మడతలు విప్పినట్లయితే అతనికి కనిపించేది.

బ్రతుకుజీవుడా అనుకుంటూ ముఖం నిండా పట్టిన చెమటలను తుడుచుకొని సోఫాలో చేరగిలపడి కూర్చున్నాడు షాడో.

ఆ పైన అక్కడినుంచి కదలటానికి కూడా మనస్కరించక సుమిత్ర డాన్స్ అయిపోయేదాకా అలాగే వెయిట్ చేశాడు. జీవన్ అతన్ని గమనిస్తూనే వున్నాడు.



"కమాన్ రాజూ! లెటజ్ గో!" డ్రస్ మార్చుకొని వచ్చి తొందరపెట్టింది సుమిత్ర. స్థావరానికి అనుకొని లేచాడు షాడో. కాని చేయిపట్టుకొని పక్కదారి నుంచి క్లబ్ పై అంతస్థుకు తీసుకువెళ్ళింది.

ఒక ఎయిర్ కండిషన్డ్ గదిలో ఫోమ్ బెడ్ మీదికి అతన్ని నెడుతూ, "రాజూ! కావాలని అనుకుంటే నేను కాదన్నానా....బాస్‌కి చెప్పి రికమండేషన్స్ సంపాదించుకోవటం ఎందుకు?" అన్నది.

షాడో శరీరం అసహ్యంతో జలదరించింది "క్షమించాలి సుమిత్రా....ఏ పనిలోనూ నాకు ఒకరి రికమండేషన్లు అవసరంలేదు. నేను కోరుకున్న వారు నాకు సంతోషాన్ని కలిగిస్తారు కాని....ఒకరి పనుపున వచ్చినవారు....నాకు తృప్తిని అందీయలేరు" అంటూ ఆమె చేతులు విదిలించుకొని లేచి నిలబడ్డాడు.

"సారీ రాజూ....ఒకటి అనబోయి మరొకటి అన్నాను. కమాన్....లెటజ్ ఎంజాయ్" మత్తుగా పిలిచింది సుమిత్ర.

సిగిరెట్ వెలిగించుకుంటూ తల అడ్డం తిప్పాడు షాడో. "నో డీల్ బేబీ! ఇంకెవరినైనా వెతుక్కో" అంటూ తలుపు తెరుచుకొని బయటికి వెళ్ళిపోయాడు.

సుమిత్ర ముఖంలో కోపం, ఆశ్చర్యం మొదలైన భావాలన్నీ ఒకేసారి ప్రత్యక్షమయ్యాయి. కింది పెదిమను మునిపళ్ళతో కొరుక్కుంటూ టేబిల్ మీదవున్న ఫోన్‌ని అందుకున్నది.

కిందికి వెళ్ళి షాడో తన్ను నీడలా అనుసరిస్తున్న జీవన్‌ని చూసి గాంబ్లింగ్ సెక్షన్‌లోనే ఆగిపోయాడు. రమ్మీ టేబిల్ ముందుకూర్చుని తనవారిని కలుసుకునే ఆలోచనను విరమించుకున్నాడు.

# 12

"వ్హాట్ రాజూ! వాట్ హాపెన్డ్ టూ యూ లాస్ట్ నైట్?"
కుతూహలంగా చూస్తూ అడిగాడు బాస్-షాడో స్థావరానికి తిరిగి రాగానే.

జరిగిన విషయం ఆయనకి తెలిసిందని గ్రహించాడు షాడో. "బాస్....నా ప్రోగ్రాంలు నేను నిర్ణయించుకోవటం బాగుంటుంది. మరొకరి చెయ్యి వుండటం నాకు నచ్చదు" అన్నాడు.

"ఆల్‌రైట్. ఈ రోజు నీకు ఆఫ్. నీ ఇష్టంవచ్చినట్లు గడుపు" పేపర్లలో తల దూరుస్తూ చెప్పాడు బాస్.

సాయంత్రం నాలుగు గంటలదాకా నిద్రలో గడిపి డ్రసప్ అయ్యాడు షాడో. తనకోసం కేటాయించబడ్డ కారులో సిటీకి బయలుదేరాడు. ఎడమచేత్తో స్టీరింగ్‌ని కంట్రోలుచేస్తూ కుడిత్తో సిగరెట్ పాకెట్ మీద చిన్న మెస్సేజిని వ్రాసి కారు ఒక మలుపు తిరుగుతుండగా రోడ్డు పక్కకు విసిరాడు.

ఆ రోజు ఉదయం స్థావరానికి వస్తుండగా ముఖేష్ ఒక ఆటోరిక్షాలో తనను అనుసరించటం చూశాడు. ఎవరో



ఒకరు స్థావరం మీద నిఘావేసి వుంటారు. తన రాకపోకల్ని గమనిస్తూవుంటే ఆ మెస్సేజి వారికి అంది తీరుతుంది.

ఎటూ చూడకుండా కారును సరాసరి ఆల్ఫాహోటల్ ముందుకు తీసుకువెళ్ళి ఆపాడు. రెస్టారెంట్‌లో సుష్టుగా టిఫెన్ చేసి. ఒక కిళ్ళీని బిగించి, సిగరెట్ కాల్చుకుంటూ ప్లాజా థియేటర్‌కి వెళ్ళాడు.

అప్పటికే ప్లాజా ఆవరణలో నాలుగు మూలలా నిలబడి వున్నారు ముఖేష్, శ్రీకర్, వాసులు. బిందు బాల్కానీ టిక్కట్లు ఇచ్చే ప్రదేశంలో నిలబడివుంది. సీతారామ్ సైకిల్‌స్టాండ్ దగ్గిర పీఠం వేసుకున్నాడు.

బిందువైపు చూస్తూ తల వూపి క్యూలో నిలబడ్డాడు షాడో.

పదినిముషాల తర్వాత టిక్కట్లు ఇచ్చారు. రెండు టిక్కట్లు తీసుకుంది బిందు. కౌంటర్ ముందునుంచి ఆమెను అనుసరించాడు షాడో.

"రాజూ....ఆ ఐ. జీ. పి—" సీటులో కూర్చోగానే మొదలు పెట్టింది బిందు. షాడో ఆమెను వారించే అవకాశం లేకపోయింది. జరుగవలసిన డామేజి జరిగిపోయింది.

వారికంటె ముందుగా వచ్చి ఒక పక్కగా నిలబడి వున్న జీవన్—ఆ మాటలు వినగానే చటుక్కున బయటికి వెళ్ళిపోయాడు.

మెరుపులా బాల్కానీ బయటికి వచ్చాడు షాడో. హేండ్‌కర్చిఫ్ తీసి మూడుసార్లు తలచుట్టూ గాలిలో వూపాడు.

శ్రీకర్ చూశాడు ఆ సైగని. ఈల వేసి ముఖేష్‌ని హెచ్చరించాడు. ముఖేష్ చూపును అర్థం చేసుకొని థియేటర్ గేటు ముందు నిలబడ్డాడు వాసు. సీతారామ్....పిట్ట గోడను దూకి రోడ్డు పక్కగా ఆపి వుంచిన టాక్సీని గేటు ముందుకు తీసుకువచ్చాడు.

బాల్కానీ మెట్లు దిగి చకచకాఅడుగులు వేస్తూ గేటు దాటాడు జీవన్. అతని చూపు అంతా అక్కడికి కొద్ది దూరంలోవున్న పబ్లిక్ టెలీఫోన్ బూత్‌మీద వుంది. తన అవివేకం గాంగ్‌కి ఆపద కొని తెచ్చిందన్న ఆలోచన అతన్ని దహించివేస్తోంది. తను చేసిన తప్పు తనే సరిదిద్దుకోబోతున్నందుకు-తనకు కంటిలో నలుసులా తయారైన వ్యక్తి-తన దారినుంచి తొలగింపబోతున్నందుకూ ఒక విధంగా సంతోషంగానూ వుంది.

ఆ ఆలోచనలలో పడి చుట్టుముట్టిన వారిని గమనించలేకపోయాడు. వేగంగా పైకిలేచింది వాసు ఇనుప పిడికిలి. బలంగా అతని మెడమీద వాలింది.

జీవన్ కళ్ళముందు పంచరంగుల నక్షత్రాలు వెలిశాయి. స్పృహతప్పి పడిపోయాడు. రోడ్డుమీది జనం ఏం జరుగుతున్నదో గ్రహించేలోపుగానే అతన్ని టాక్సీలో ఎక్కించి వేగంగా అక్కడినుంచి కదిలిపోయారు ముఖేష్ బృందం.



సగం సినిమా చూశాడు షాడో. ఆ పైన చూడలేకపోయాడు.

"కమాన్ బిందూ....ఏమయిందో తెలుసుకుందాం" అంటూ బిందూ చేతిని పట్టుకొని బయటకు లాక్కువచ్చాడు. కారును థియేటర్‌లోనే వదిలి టాక్సీలో రాణీగంజ్ చేరుకున్నారు యిద్దరూ.

అప్పటికి కాళ్ళు చేతులు బంధింపబడి అదివరకటి గదిలోకే చేర్చబడివున్నాడు జీవన్. స్పృహ వచ్చింది.

షాడోను చూడగానే అతని కళ్ళు చింతనిప్పుల్లా మెరిశాయి. "దుర్మార్గుడా! నమ్మకద్రోహీ!! యూ డర్టీ డబుల్ క్రాసర్!! ఇందుకు ఫలితం అనుభవిస్తావ్. బాస్‌కి తెలిసిన మరుక్షణం నీ గతి ఏమౌతుందో చూసుకో!" అని గర్జించాడు.

అతని ఎదురుగా గోడకు ఆనుకొని కూర్చున్నాడు షాడో.

"జీవన్....బాస్ యీసారి వేస్తున్న ప్రోగ్రాం ఏమిటి? ఏ బ్యాంకును కొల్లగొట్టాలని ఆలోచిస్తున్నాడు?" అని ప్రశ్నించాడు మృదువుగా.

"నాకు తెలియదు. తెలిసినా నీకు చెప్పను."

"చెప్పు జీవన్. చేసిన పాపాలకు నిష్కృతి అయినా లభిస్తుంది."

"నీతులు బోధిస్తున్నావా? కన్నాలువేసి బ్రతికేదొంగవి. నిన్ను అందలం ఎక్కించాలని అనుకోవటం మాదితప్పు."

తల విదిలిస్తూ లేచి నిలబడ్డాడు షాడో. "ముఖేష్.... ఇతన్ని జాగ్రత్తగా కనిపెట్టుకొని వుండండి. విడుదల అయ్యాడో ....మన పని గోవింద కొడుతుంది. నేను తిరిగి పోవాల్సిన టైంఅయింది" ముఖేష్‌ని హెచ్చరించి బయటకు వచ్చాడు.

పెద్దపెద్దగా అరిచి ఛండాలమైన భాష ఉపయోగించడం మొదలుపెట్టాడు జీవన్. అంతవరకూ ఓపికగా వింటున్న వాసు, సహనం అంతరించింది. లాగిపెట్టి నెత్తిమీద ఒకటి వేశాడు. దిమ్మెరబోయి తల వాల్చేశాడు జీవన్. మరి మాట్లాడలేదు.

"రాజూ! అప్పుడే పోవాలా? తెల్లవారిన తర్వాత వెళ్ళొచ్చుగా!" టాక్సీ ఎక్కుతూ గారాలుపోయింది బిందు.

"సారీ డియర్.... డ్యూటీ యీజ్ డ్యూటీ" ఆమె ముంగురులు సవరిస్తూ అన్నాడు షాడో.

ప్లాజా దగ్గిరికి వచ్చేసరికి సినిమా అయిపోయింది. ఆ జనంలో కలిపి కారును బయటికి తీసుకువచ్చాడు షాడో. బిందును హెచ్చరించి అతి వేగంగా స్థావరం వైపు పోనిచ్చాడు.

హాల్లోనే ఎదురైనాడు బాస్. పన్నెండు గంటలదాకా కబుర్లతో కాలక్షేపం చేసి తన గదికి తిరిగివచ్చాడు. బాస్ మాత్రం నిలబడిన చోటునుంచి కదలకుండా స్థావరానికి వచ్చే మట్టి రోడ్డువైపే చూస్తూ వుండటం అతని దృష్టి నుంచి తప్పించుకోలేదు.

* * *



"ఫ్రండ్స్ ...నేను చెప్పిన ప్రోగ్రాం....డిటెయిల్స్ అన్నీ కరెక్టుగా వర్క్ అవుట్ చేయటం జరిగింది. ఎల్లుండి రాత్రి పన్నెండు గంటలకు మనం డెక్కన్ బ్యాంకు హెడ్డాఫీసు వాల్టును కొల్లగొట్ట బోతున్నాం."

హాలంతా గాంగ్ అనుచరులతో నిండివుంది. స్థావరానికి కాపలావుండే పదిమందిలోనూ ఎనిమిది మంది ఆ రోజున మీటింగ్‌కి వచ్చారు. అందరూ బాస్ చెప్పే మాటను శ్రద్ధగా వింటున్నారు.

"ఇంతవరకూ మనంచేసిన దొంగతనాలన్నీ ఒకఎత్తు. ఈ చోరీ మరొక ఎత్తు. షాడో తర్వాత షాడో లాంటి రాజా మన గాంగ్‌లో చేరటం నేను యీ నిర్ణయానికి రావటానికి కారణం అయింది."

"జంటిల్మన్.... ఈసారి మొత్తం పదికోట్ల రూపాయల విలువచేసే కరెన్సీ, బంగారు నగలు.... మొదలైనవిదోచుకోబోతున్నాం. ఇంక కొంతకాలంవరకూ మన వ్యాపకాలు కట్టిపెట్టి రహస్యంగా వుండాలి. ఎల్లుండి రాత్రి ప్రోగ్రాం అయిపోగానే నాలుగు రోజులు విశ్రాంతి. ఆ తర్వాత అందరమూ బెంగుళూరు వెళ్ళిపోతాం. రెండు నెలలపాటు రెస్ట్ తీసుకొని తిరిగి మన కార్యకలాపాలు మొదలు పెడదాం."

పెద్దపెట్టున చప్పట్లు చరిచి తమ హర్షాన్ని వెలిబుచ్చారు గాంగ్ మెంబర్లు అందరూ.

ఉన్నట్లుండి సుమిత్ర లేచి నిలబడింది. "బాస్....జీవన్

ఏమయ్యాడో తెలియటంలేదు. ప్రోగ్రాం నాటికి అతను రాకపోతే ఎలాగ?" ప్రశ్నించింది.

రెండు క్షణాలపాటు గంభీరంగా వుండిపోయాడు బాస్.

"జీవన్ వస్తాడనే ఆశిద్దాం. రాకపోతే....ఎలాగో ఒకలా ఎడ్జస్టు చేసుకోవాలి. రాజుకు అతన్ని సహాయంగా నియమిద్దామని అనుకున్నాను. అతను లేనిపక్షంలో ఆ స్థానాన్ని నువ్వు భర్తీ చేయాలి."

తల వూపి తన స్థానంలో కూర్చుంది సుమిత్ర.

"మైడియర్ ఫ్రండ్స్ ..రేపు ఉదయం మీరు చేయవల పెన పనులు....వివరంగా వ్రాయబడిన పోస్టర్లు యిస్తాను చదువుకొని సిద్ధంగా వుండండి. విష్ యూ ఎ హేప్పీ టైం" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు బాస్.

ఒకరినొకరు తోసుకుంటూ కౌంటర్ దగ్గిర గుమికూడారు అందరూ. తనను వెతుకుతూ వస్తున్న సుమిత్రను గమనించి, హడావుడిగా ఒక లిక్కర్ బాటిల్ చంకన పెట్టుకొని చల్లగా బయటకు జారుకున్నాడు షాడో. మళ్ళీ ఎవరికీ అనుమానం రాకుండా....కాపలా నిలబడిన ఒక మెంబర్ దగ్గిర కూర్చుని విస్కీ అంతు చూడటంలో మునిగిపోయాడు.

# 13

బాస్ ప్రోగ్రాం ఎప్పుడు ఫిక్స్ చేశాడో జీవన్‌కి తెలుసు. షాడో సినిమాకని బయలుదేరిన రోజునే ఆ విషయాలు అతనితో చర్చించాడు బాస్.



రోజులు గడుస్తున్నకొద్దీ జీవన్‌లో ఆత్రుత అధికం కాసాగింది. రాజు తనను డబుల్ క్రాస్ చేస్తున్నాడు. తను ఆ విషయం బాస్‌తో చెప్పకపోతే గాంగ్ సర్వనాశనం అవుతుంది.

రెండురోజులు ఓపికగా తప్పించుకొనే మార్గం కోసం చూశాడు. ఏదీ కనిపించలేదు. ఈసారి బంధించినప్పుడు బూట్లు వూడతీసి సాక్స్‌తో వుంచారు. బూట్లతోపాటు వాటిలోవుండే సాధనాలుకూడా పోయాయి.

మూడవ రోజు మధ్యాహ్నం .... ప్రోగ్రాం రేపటి రోజున అనగా....ఎదురు చూడని అవకాశం జీవన్‌కి లభించింది.

రోజూ అతనికి భోజనం పట్టుకువచ్చే యువకులు ఆ రోజు రాలేదు. ఒక వృద్ధుడు రొట్టెలున్న పళ్ళెం తెచ్చి జీవన్ ముందుంచాడు. చేతికివున్న కట్లను వూడతీసి తినమని సైగచేశాడు. రెండు రొట్టెలను తిన్నాడు జీవన్. మంచినీళ్ళు కావాల్సి వచ్చింది.

తన మతిమరుపుతనానికి నిందించుకుంటూ మంచినీరు తెమ్మని భార్యను పిలిచాడా వృద్ధుడు.

రెండు క్షణాలపాటు జీవన్‌ని కనిపెట్టి వుండటంలో తాత్సారం జరిగింది. ఆ అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నాడు జీవన్. పళ్ళెం ఎత్తి వృద్ధుడి తలమీద బలంగా మోదాడు.

ఖంగుమన్న శబ్దం వచ్చింది. తల చిట్లి రక్తం భుజాల మీదికి కారుతుండగా నేలమీద పడిపోయాడతను.

క్షణంకూడా ఆలస్యం చెయ్యకుండా కాళ్ళకున్న బంధాలను సడలించుకున్నాడు జీవన్. చెంగున లేచి ద్వారంలో నుంచి బయటకు గెంతాడు. మంచినీరు తెస్తున్న సీతారామ్ భార్యకు అతని వీపుమాత్రం కనిపించింది. గదిలోకి తొంగి చూసి.... జరిగిన విషయాన్ని అర్థం చేసుకుంది. వెంటనే రోడ్డుమీదికి వచ్చింది.

పాన్ షాప్ దగ్గిర కూర్చుని వచ్చేపోయేవారిని చూస్తున్నాడు శ్రీకర్. ముఖేష్ ఐ. జి. పి. ని ఒక కంట కనిపెట్టటానికి వెళ్ళాడు. వాసు పాన్ డబ్బీలో కూర్చుని బిజినెస్ చేస్తున్నాడు.

జరిగింది వినగానే నెత్తిమీద పిడుగు పడినట్లు అదిరిపడ్డారు వారిద్దరూ.

"వాసూ! నువ్వు బాబాయిని హాస్పిటల్‌కి తీసుకువెళ్ళు. నేను ముఖేష్‌కి చెప్పివస్తాను" అంటూ అటు వచ్చిన ఆటోని పట్టుకొని టాంక్ బండ్ మీదుగా ఐ. జి. పి. ఆఫీసుకు దూసుకుపోయాడు.

* * *

రాణీగంజ్ నుంచి ఒక టాక్సీలో లంగర్‌హౌస్ చేరుకున్నాడు జీవన్. అక్కడినుంచి కొండగుట్టలకు అడ్డంపడి సాయం సమయం వేళకు స్థావరాన్ని సమీపించాడు.

కాపలావారు అతన్నిచూసి ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ ఆహ్వానించారు.



"రాజు ఎక్కడ వున్నాడు?" జీవన్ అడిగిన మొట్టమొదటి విషయం అది. గదిలో పడుకొని నిద్రపోతున్నట్లు చెప్పాడు ఒక మెంబర్.

క్షణంకూడా ఆలస్యం చేయకుండా బాస్ గదిలోకి వెళ్ళాడు జీవన్. అతన్ని చూడగానే బాస్ ఆనందానికి అంతులేక పోయింది.

"బాస్.... నేను ఒక పెద్ద తప్పుచేశాను. మీరు అందుకు ఏ శిక్ష విధించినా సంతోషంగా అనుభవిస్తాను. నామాటల్ని జాగ్రత్తగా విని జరుగవలసింది ఆలోచించుకోండి" అంటూ జరిగిన సంఘటనలను వివరంగా తెలియచెప్పాడు జీవన్.

పళ్ళు కొరుకుతూ డ్రాయర్‌లోవున్న రివాల్వర్‌ని బయటకు తీసాడు బాస్.

"నాకు తెలుసు. మొదటినుంచీ నాకు అనుమానంగానే వున్నది. దట్ బ్లడీ బాస్టర్డ్ యీజ్ షాడో. మనం [illegible]డో పేరు పెట్టుకొని దొంగతనాలు చేస్తున్నట్లు తెలిసి మనలనందర్నీ పట్టించడానికి వచ్చారు. వాడి అంతుచూడకపోతే లాభంలేదు" అన్నాడు.

షాడో పేరు వినగానే తెల్లబోయాడు జీవన్. "బాస్... అతను షాడోనే అయితే మీరు తొందరపడకండి. నిదానంగా ఆలోచించి చేయండి ఏ పనైనా" అని మాత్రం అనగలిగాడు.

ఆ రెండు మాటలూ బాస్ కాళ్ళకు బ్రేకులు వేశాయి. నిజమే! తన విషయం బయట పడిందని తెలిసినమరుక్షణం

కార్నర్ చెయ్యబడిన పెద్ద పులిలా ఎదురుతిరుగుతాడు షాడో. ముందు తను ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది.

కాస్త నిదానంగానే బాస్ ఆలోచనలు కొత్త పుంతలు తొక్కాయి. "శహభాష్ జీవన్...మంచి ఆలోచనచెప్పావ్. వెళ్ళి మన వారినందర్నీ హెచ్చరించు. నువ్వు తిరిగివచ్చినట్లు రాజుకు తెలియకూడదు. అతను షాడో అని మన యిద్దరికీ తప్ప మరొకరికి అర్థం కాకూడదు" అన్నాడు జీవన్ భుజం చరుస్తూ.

తను చేసిన పొరపాటును బాస్ అపార్థం చేసుకోకపోవటంతో ఆనందపడుతూ ...ఆ ఆజ్ఞలను అక్షరాలా అమలులో పెట్టించటానికి కదిలిపోయాడు జీవన్.

టేబిల్ మీదవున్న అలారం స్విచ్ ని నొక్కాడు బాస్. చెవులు దిబ్బళ్ళు పడేలా స్థావరంలోని బెల్ మ్రోగింది.

గాంగ్ మెంబర్లు అందరూ హాలులో సమావేశమైనారు.

"రాజు ఎక్కడ?" వారందర్నీ చూస్తూ ప్రశ్నించాడు బాస్.

ఒక అనుచరుడు షాడో గదికివెళ్ళి, అతన్ని నిద్ర నుంచి లేపి హాల్లోకి తీసుకువచ్చాడు.

"మైడియర్ మెంబర్స్....అనుకోని పరిస్థితులవల్ల.... రేపటి ప్రోగ్రాం కాన్సిల్ అయింది."

బాస్ మాటలు అందరి ఉత్సాహంమీదా చన్నీళ్ళు చిలకరించాయి. వారి వదనాలను పరికించి చిరునవ్వు నవ్వాడు బాస్. "ఫ్రండ్స్....రేపటి ప్రోగ్రాం కాన్సిల్ అయిందని అన్నానేగానీ....పూర్తిగా రద్దు అయిందని అనలేదు. మనం



వేసుకున్న అంచనాలు కొంచెం ముందుకు జరిగాయి. ఈ రోజే దెక్కన్ బాంకుమీదికి వెళుతున్నాం రాత్రి పన్నెండు గంటలకు దాన్ని కొల్లగొట్టబోతున్నాం. మీకు యిచ్చిన కాగితాలలో తేదీని మాత్రం మార్చుకోండి"

చప్పట్లతో మార్మోగిపోయింది స్థావరం. ఎవరికి వారు హడావుడిగా లేచి ఎవరి ఏర్పాట్లను వారు చూసుకోవటంలో నిమగ్నులై పోయారు.

"రాజూ! నీ ఎలర్ట్....అంతా నీ మీద ఆధారపడివుంది" షాడోని ఒకసారి హెచ్చరించి తన గదికి వెళ్ళిపోయాడు బాస్.

ఎందుకలా ప్రోగ్రాం ఛేంజ్ అయిందో అర్థంకాక మెల్లిగా తన గదికి తిరిగివచ్చాడు షాడో. ఏదో జరుగకూడని విషయం జరిగిందని అతనికి అనిపించసాగింది. ఎల్లప్పుడూ ప్రమాదాలను గురించి హెచ్చరించే సిక్స్త్ సెన్స్ ముందు ఏదో ప్రమాదం ముంచుకు రాబోతున్నదని హెచ్చరికలు పంపసాగింది.

ఏది ఏమైనా యీ విషయం తనవారికి తెలియాలి. అరు నూరైనా నూరు ఆరయినా....ఈ దొంగతనం జరుగకూడదు.

కిటికీ దగ్గిరే నిలబడి కొండ గుట్టలవైపు చూడసాగాడు. సడన్‌గా అతని హృదయంలో ఒక ఆలోచన మెదిలింది.

అంతకుముందు స్థావరం వున్నట్లే యిదికూడా కొండ గుట్టల మధ్యనే వున్నది. కాని దీనిచుట్టూవున్న గుట్టలకు

ఆవల ఎత్తైన కొండలున్నాయి. వాటిమీద ఎక్కితే తమ బంగ్లా. బంగ్లాలోని తన కిటికీ స్పష్టంగా కనిపిస్తుంది— బైనాక్యులర్స్ వుపయోగించి చూస్తే!

వెంటనే బెడ్‌షీట్‌ని ఒక చివరచించి రెండు చదరపు ముక్కలు కింద చేశాడు. వాటిని జెండాలలాగా పట్టుకొని సిగ్నల్స్ ఇవ్వటం ప్రారంభించాడు.

# 14

కొండల మీద కూర్చుని బైనాక్యులర్స్‌తో గుట్టల మధ్య కనిపిస్తున్న బంగ్లానే గమనిస్తున్నది బిందు.

షాడో గది కిటికీ దగ్గర నిలబడటం ఆమెకు తెలుస్తూనే వున్నది. అతను ఏమైనా సిగ్నల్స్ యిస్తాడేమో అని ఓపికగా ఎదురుచూడసాగింది. ఒక అరగంటసేపు కదలకుండా కిటికీ దగ్గిరే నిలబడి వున్నట్లుంటి లోపలికి వెళ్ళాడు షాడో. పది నిముషాల తరువాత రెండు జెండాలతో తిరిగివచ్చాడు.

బిందు గుండెలు వేగంగా కొట్టుకోవటం ప్రారంభించాయి. ఆ సిగ్నల్స్‌ని అర్థం చేసుకొనేసరికి ఆమె శరీరమంతా చెమటలతో నిండిపోయింది.

బైనాక్యులర్స్‌ని అక్కడే వదిలి వేగంగా కొండదిగి సిటీ వైపు అడుగులు వేయటం ప్రారంభించింది. ముఖేష్ చీకటి పడిన తరువాత వస్తానని అన్నాడు. కాని, అతను వచ్చేదాకా వెయిట్ చేసే టైం లేదు. వెంటనే ఏర్పాట్లు చేయటం ప్రారంభించాలి. లేకపోతే షాడోకు సహాయం చేయడం అసంభవం అవుతుంది.



పరుగులాంటి నడకతో లంగర్‌హౌస్ చేరుకున్నది. అప్పుడే కదలబోతున్న సిటీబస్ ఎక్కి మెహదీపట్టణంలో దిగింది. బస్ వేగం ఆమెకు నచ్చలేదు. ఇంకా వేగంగా వెళ్ళిపోవాలి. మెహదీపట్టణంలో టాక్సీఎక్కి డ్రయివర్‌ని హెచ్చరించింది.

పావుగంటలో రాణీగంజ్ తీసుకువెళ్ళాడతను.

అప్పటికి ముఖేష్ పాన్‌షాపు దగ్గిరికి చేరుకున్నాడు. శ్రీకర్, వాసు, అతను కలిసి ఏం చేయాలా అని తలలు బద్దలు కొంటుకుంటున్నారు.

సుడిగాలిలా దూసుకువచ్చిన బిందును చూడగానే అదిరి పడి ఎదురుగా వచ్చారు. "గెట్ రెడీ! రాత్రికి అటోయిటో తేల్చుకోవాలి" అంటూ షాడో మెస్సేజిని వారికి వివరించింది.

జీవన్ తప్పించుకున్నాడన్న విషయం బిందుకు చెప్పకుండా తమలోనే దాచుకున్నారు వారందరూ. చెప్పి ప్రయోజనం ఏముంది? ఎలాగూ రాత్రికి అంతా సెటిల్ అవబోతున్నది. కాదని చెపితే....బిందు ఎలా ప్రవర్తిస్తుందో వూహించటం కష్టం.

షాడో ప్రాణానికి అపాయం సంభవించబోతున్నదని తెలిసిన మరుక్షణం వంటరిగా వెళ్ళి ఆ గాంగ్ మీద విరుచుకుపడినా....పడగలదు.

ఆ విషయం ఐ. జీ. పి.కి రిపోర్టు చెయ్యాలా వద్దా అన్న విషయం వారికి కొరకరాని సమస్య అయింది.

అదికూడా అంతే. రిపోర్టుచేస్తే, ఒక తంటా! చేయకుండా వుంటే మరొకతంటా!!

*　　　*　　　*

స్థావరంలోవున్న వాహనాలన్నీ బారులు తీర్చి బంగ్లా ముందు నిలబెట్టబడ్డాయి. ఆయుధాలు ధరించిన మెంబర్లు ఒకరొకరుగా వాటిల్లో ఎక్కి కూర్చుంటున్నారు సుమిత్ర, బాస్ ఒక పక్కగా నిలబడి అందర్నీ జాగ్రత్తగా పరీక్షించి చూసుకుంటున్నారు.

వరండాలో వున్న బెంచీమీద కూర్చుని తన లెక్కలు తను చూసుకుంటున్నాడు షాడో. మొత్తం పది అంబాసిడర్‌కార్లు. అన్నిటికీ నెంబర్ ప్లేట్లు మార్చబడ్డాయి. ఒక్కొక్క కారులోనూ నలుగురు మెంబర్లు కూర్చున్నారు. రెండు మీడియం సైజు వాన్లు. వాటిలో పదిమంది కూర్చున్నారు. పదిహేను మోటార్‌సైకిళ్ళు....ముందు కదిలిపోయాయి.

స్థావరానికి కాపలాగా పదిమంది మాత్రమే వున్నారు. మెంబర్ల దగ్గరవున్న డబ్బు....బాస్ చేర్చిన సొమ్ము అంతా స్థావరంలోనే వుంది.

ఒకటొకటిగా మోటార్‌సైకిళ్ళను అనుసరించాయి అంబాసిడర్‌కార్లు. వాటివెనుక వాను కదిలాయి. అందరి కంటే ఆఖరున ఒక ఫియట్‌కారులో బాస్, సుమిత్ర, షాడో బయలుదేరారు. స్టీరింగ్ ముందున్న వ్యక్తి ముఖం ఆ చీకటిలో షాడోకు సరిగా కనిపించలేదు. కనిపించకుండా పెద్ద తలపాగా చుట్టుకొని వున్నాడతను.



పదకొండు గంటలు కొట్టేసరికి గాంగ్ మొత్తం డెక్కన్‌బాంక్ పరిసరాల్లోకి చేరుకుంది రెండు అంబాసిడర్లను గేటు సమీపంలో ఆపి మిగిలిన వాహనాలన్నీ దూరంగా నిలబెట్టారు.

బాంకు ఆవరణను ఆనుకునివున్న పెద్ద వుసిరిక చెట్టు నీడలో నిలబడి వాచీవంక చూసుకున్నాడు బాస్.

పదకొండున్నర సూచించిన తరువాత చేయి ఎత్తి అనుచరులకు సైగ చేశాడు. మెల్లిగా ఇద్దరు అనుచరులు ముందుకు కదిలారు. తాగినవారిలా తూలుతూ గేటు ముందు నిలబడి పెద్దగా అరుచుకోవటం ప్రారంభించారు.

ఆవరణ లోపలవున్న వాచ్‌మన్ అది గమనించనట్లు వుండిపోయాడు. వారి అరుపులు శృతిమించి చేతులు కలియటం వరకూ వెళ్ళింది. ఆపైన అతను సహించలేకపోయాడు.

గేటు దగ్గిరికి వచ్చి...."ఇక్కడ పోట్లాడకూడదు. మర్యాదగా అవతలికి వెళతారా....పోలీసులను పిలవమంటారా?" అని గద్దించి పలికాడు.

"అదికాదు సాబ్....మీరే చెప్పండి. వీడు నాకు పది రూపాయలు బాకీ. తెగతాగిలేదు పొమ్మంటున్నాడు" అంటూ గేటు దగ్గిరికి వెళ్ళాడొక అనుచరుడు.

"అరె జావ్ జావ్....ఏమిటీ గోల!" విసుక్కున్నాడు వాచ్‌మన్.

అవే అతని ఆఖరి మాటలు. గేటును సమీపించిన అను

చరుడు....చటుక్కున ముందు జరిగి అతని మెడను బలంగా ఒడిపి పట్టుకున్నాడు. రెండవ అనుచరుడు చేతిలో వున్న ఇనుపకడ్డీతో బలంగా అతని తలమీద మోదాడు.

వాచ్‌మన్ అడ్డంకి తీరగానే నిశబ్దంగా అవరణలోకి అడుగుపెట్టారు అందరూ. నలుగురు అనుచరులు రోడ్డు మీద కాపలా నిలబడ్డారు. బాంక్ ముఖద్వారం సమీపించి, "భాయీ....భాయీ." అని పిలిచారు ఇద్దరు మెంబర్లు.

లోపలనున్న వాచ్‌మన్ వెంటనే సమాధానం ఇచ్చాడు. మళ్ళీ వీరు అదేమాదిరి పిలవటంతో విసుక్కుంటూ తలుపు తెరిచాడు. మరుక్షణం అతనికికూడా మొదటి వాచ్‌మన్ గతే పట్టింది.

వెంటనే ఇద్దరు మెంబర్లు, బాంక్‌కి కనెక్షన్సు ఇస్తున్న ఎలక్ట్రిక్ వైర్లను తెంపి కరెంట్‌ని ఆటంకపరిచారు.

వాల్టుకు అమర్చబడివున్న బర్గ్లర్ అలారం ఎందుకూ పనికిరాకుండాపోయింది. మరికొంత మంది టెలీఫోన్ వైర్లను వూడపీకేశారు.

మిగిలిన మెంబర్లు బాంక్ భవనంచుట్టూ నిలబడ్డారు.

"రాజూ! కమాన్ క్విక్!" హెచ్చరించాడు బాస్.

సుమిత్ర వెంటరాగా వాల్టు తలుపుల దగ్గిరికి వెళ్ళాడు షాడో. బాస్ అందించిన స్టెతస్కోపును చెవులకు తగిలించుకొని వాల్టును తెరిచే కాంబినేషన్‌ని కనిపెట్టటంలో నిమగ్నుడై పోయాడు.



బాస్ ఒకచోట నిలబడకుండా అన్ని చోట్లకూ తిరుగుతూ అందర్నీ హెచ్చరిస్తున్నాడు.

పావుగంట తర్వాత వాల్టు డోర్‌ని తెరువగలిగాడు షాడో. అంతకుమించి ఆలస్యంచేస్తే బాస్ అనుమానపడే అవకాశం వుంది.

"వెల్‌డన్ రాజూ! ఇక లోపలి లాకర్ల విషయం చూడు. కమాన్ క్విక్ క్విక్" దూరంనుంచి హుషార్ చేశాడు బాస్.

ముందు షాడో... తర్వాత సుమిత్ర. వాల్టు లోపలికి వెళ్ళారు. రెండు నిముషాలలో ఒక లాకర్‌ని తెరిచాడు షాడో. అందులో అన్నీ రకరకాల డాక్యుమెంట్సు వున్నాయి.

దాన్ని వదిలి మరొక లాకర్‌ని సమీపించాడు షాడో. సుమిత్ర చేతికి అందిన డాక్యుమెంట్‌ని ఒకదాన్ని తెరిచి బాటరీలైటు వెలుగులో చూడటం ప్రారంభించింది.

రెండవ లాకర్‌ని తెరిచి, మూడవ లాకర్‌వైపు వెళుతూ వాచివంక చూసుకున్నాడు షాడో. పన్నెండుగంటలయింది. ఈ పాటికి పోలీసులు రావాలి. తన మెస్సేజి వారికి అందిందా?

డాక్యుమెంట్స్ చదువుతున్న సుమిత్ర ముఖం తెల్లగా పాలిపోయింది.

"రాజూ!" అని పిల్చింది అస్పష్టంగా.

ఏమిటన్నట్లు చూశాడు షాడో.

"రాజూ! ఇది చూశావా? ఇందులో తన ఆస్తినంతా అనాధ శిశువుల పెంపకానికి వినియోగించమని ఒక ధనవంతుడు వ్రాసిన వీలునామా. ఈ బ్యాంకును అందుకు ట్రస్టీగా నియమించాడు."

"అందులో వింతఏముంది సుమిత్రా? బాంకులు అంటే ప్రజలకు సాయంచేసే సంస్థలు అని అర్థం ఇక్కడ డబ్బు అంతా ప్రజలది. ఆ ప్రజలలో రకరకాల వారు వుంటారు. మనం ఇలాంటి విషయాలను గురించి ఆలోచించకూడదు."

పెదవులు బిగించి ఆ డాక్యుమెంట్‌ని లాకర్‌లో పడవేసి లాకర్‌ని మూసేసింది సుమిత్ర.

నెమ్మదిగా ఒక్కొక్క నోట్లకట్టనూ అందుకొని వెంట తెచ్చిన సూట్‌కేసులో పేరుస్తున్నాడు షాడో.

ఉన్నట్లుండి అతనికి అడ్డం వెళ్ళింది సుమిత్ర. సూట్‌కేసులో వున్న డబ్బునంతా తిరిగి లాకర్‌లోకి నెట్టి.... మూసేసింది.

క్లిక్ మంటూ లాకర్ తాళాలు బిగుసుకున్నాయి.

"సుమిత్రా! ఏమిటా పని? నీ కేమైనా మతిపోయిందా?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు షాడో.

తల అడ్డం తిప్పిందామె. "లేదు రాజూ! నాకు మతి పోలేదు. ఇప్పుడే పోయినమతి తిరిగొచ్చింది. రాజూ! నేను ఈ వృత్తిలో ఎందుకు దిగానో తెలుసా?" అని అడిగింది.

షాడో విస్ఫారిత నేత్రాలతో ఆమెవంకే చూస్తున్నాడు.



"రాజూ! చిన్నతనంలోనే నా తల్లి తండ్రులు గతించారు. నా అనేవారు లేక.... ఆలనా పాలనా చూసే దిక్కులేక గాలికి పెరిగాను. చెడుత్రోవలు పట్టాను. నాశనమైపోయాను. కాని రాజూ.... నా లాంటి వారికి సాయంగా.... కొందరు ధర్మాత్ములు నిలబడివున్నారనీ.... అటువంటి వారికి బాంకులు.... సహాయపడుతూ వుంటాయనీ ఈ నాడే తెలిసింది. నేను దురదృష్టవంతురాలిని. నాకు ఆ అండ లభించలేదు కాని నా లాంటివారు యీ దేశంలో ఇంకా చాలా మంది వున్నారు. వారి జీవితాల్ని నా చేతులారా నేను నాశనంచేయలేను. ఆ పని నా వల్లకాదు" కన్నీరు విడుస్తూ ఆర్ద్రంగా అన్నది సుమిత్ర.

"బాస్ వింటే విన్ను నిలువునా నరికి పోగులు పెడుతాడు" హెచ్చరించాడు షాడో.

మెరుపులా బ్లౌజులో నుంచి చిన్నపిస్టల్‌ని తీసింది. "నా కంఠంలో ప్రాణం వుండగా యీ వాల్టులోకి ఎవరినీ రానీయను, రాజూ.... మర్యాదగా బయటికి పో. నన్ను వారించటానికి చూసినా, ఈ డబ్బును తస్కరించడానికి ప్రయత్నించినా నీ ప్రాణాలు తీయటానికి గూడా వెనుకాడను" దృఢకంఠంతో హెచ్చరించింది.

"శహభాష్ సుమీ! బాగా చెప్పావ్. ఇద్దరూ ఇద్దరే. గజదొంగగా పేరు తెచ్చుకొన్న షాడో, దొంగతనాలను మాని పోలీసులతో చేతులు కలపటం-క్షణం క్రిందటిదాకా డబ్బుకోసం ఏమైనా చేయటానికి సిద్ధపడిన నువ్వు ఆ

షాడోకు నీతులు బోధించటం చాలా బాగుంది" అన్న మాటలు విని మెరుపులా అటు తిరిగాడు షాడో.

అదే సమయంలో బైటనుంచి పెద్దపెట్టునకాల్పులు విన వచ్చాయి. పోలీసు సైరన్లు.... విజిల్స్ ...కాల్పులమోతలు. దద్దరిల్లిపోవటం ప్రారంభించింది ఆ ప్రదేశం.

"దుర్మార్గుడా.... నీ పంతం నెగ్గించుకున్నావన్న మాట. అయితే ఏం? ఫలితం చూసుకోవటానికి నీ ప్రాణాలు వుండవు. అనుభవించు" అంటూ రివాల్వర్ పేల్చాడు జీవన్.

ఉన్నట్లుండి ముందుకు దూకింది సుమిత్ర. ఆ బుల్లెట్ ఆమె గుండెల్లో దిగబడింది.

ఆమెను అడ్డుచేసుకొన్న డాగర్‌ని బయటికి లాగాడు షాడో. గాలిని చీల్చుకుంటూ వెళ్ళిందది. సూటిగా పోయి జీవన్ కంఠంలో దిగబడింది.

మొదలు నరికిన చెట్టులా విరుచుకు పడిపోయాడతను.
కిందపడిన సుమిత్రను భుజాలమీద వేసుకొని వాల్టు బయటకు పరుగెత్తుకు వచ్చాడు షాడో.

"మోసం-ద్రోహం రాజా! నాకే ద్రోహం చేస్తావా? చూడు ఏం చేస్తానో" అంటూ ఎదురుగా వచ్చిన బాస్‌ని గమనించి మళ్ళీ వాల్టులోకి దూకాడు.

దూకుతూ వాల్టు తలుపును పట్టివున్న ఇనుపకొక్కేన్ని కాలితో తన్నాడు.
వెనుకా ముందూ చూడకుండా లోనికి పరుగెత్తుకు



వచ్చాడు బాస్. అతని చేతిలోని ఆటోమాటిక్ రైఫిల్ అగ్నివర్షాన్ని కురిపిస్తోంది. బుల్లెట్లు షాడో చుట్టూ పడి కందిరీగలలాగా ఝుంకారం చేస్తున్నాయి.

బాస్ వాల్టు ద్వారంలో అడుగుపెట్టటం-వాల్టు తలుపు అడ్డు తొలగి మూసుకుపోవటం ఒకేసారి జరిగాయి.

కెవ్వున కేకపెట్టాడు బాస్. రెండు టన్నుల బరువున్న ఆ ఇనుపతలుపు అతన్ని మధ్యకు కత్తిరించేసింది.

తలుపు పూర్తిగా మూసుకోకముందే ముందుకు గెంతి అడ్డుకున్నాడు షాడో. బయటికి వస్తుండగా....బిలబిల లాడుతూ లోనికి వచ్చింది పోలీసు బలగం.

"సార్....అతనే మా మనిషి" అని ముఖేష్ అరు స్తున్నా వినకుండా షాడో చేతికి సంకెళ్ళు తొడిగి బయటికి లాక్కుపోయారు.

సుమిత్రను ఆంబ్యులెన్స్‌లో ఎక్కించటం చూసి తృప్తిగా నిట్టూర్చాడు షాడో. ఒకరి తరువాత ఒకరుగా బందీలై పోలీసువాన్లలో కూర్చుంటున్న గాంగ్ మెంబ ర్లను చూసి భారంగా నిట్టూర్చాడు.

తెలిసిచేసినా తెలియక చేసినా తప్పుతప్పే. అందుకు శిక్ష అనుభవించక తప్పదు.

* * *

"ఐయామ్ సారీ మిస్టర్. వాల్టులో వున్న మనిషి దొంగ కాదని అంటే మేం ఎలా నమ్ముతాం. ఈ విష యంలో మీరు ఎన్ని చెప్పినా ప్రయోజనం లేదు. అతన్ని

వదిలిపెట్టటం అసంభవం" ఖచ్చితంగా చెప్పి ఫైళ్ళలో తల దూర్చుకున్నాడు పోలీస్ కమీషనర్.

బిందు కోపంగా ఏదో అనబోయింది. ముఖేష్ ఆమెను వారించి బలవంతంగా బయటికి లాక్కుపోయాడు.

"రాజు లేకపోతే....ఈ పెద్ద మనిషికి వీళ్ళు దొరికే వాళ్ళా! అసలు ఈయన ఉద్దేశ్యం ఏమిటి? ఏరీ! ఆ కులకర్ణి గారు ఎక్కడా?" పళ్ళు కొరుకుతూ ఫోన్ కోసం నాలుగు వైపులా చూసింది బిందు.

"అమ్మా. శాంతించు. అంతా సరి అయిపోతుంది. రాజు ఇంకో గంటలో విడుదల అవుతాడు" అప్పుడే వచ్చిన శ్రీకర్ చేతులు జోడించి విన్నవించుకున్నాడు.

ప్రశ్నార్థకంగా చూపిన బిందుకు ఐ. జి. పి.నే స్వయంగా సమాధానం ఇచ్చాడు.

"ఐయామ్ సారీ మేడమ్. చాలా అనుచితంగా ప్రవర్తించాం. మీ రాజును వెంటనే విడుదల చేస్తున్నాం. ఈ విషయం నాతో నింపాదిగా చెపితే సరిపోయేది. ఇందుకు హై లెవెల్స్‌లో ప్రెషర్ తేవటం ఏం బాగుంది?" మాటలో మాటగా తన గోడు వెళ్ళబోసుకొని వెళ్ళిపోయాడు.

మరో అరగంటకల్లా షాడో తనవారిని కలుసుకున్నాడు.

"బిందూ. సుమిత్రకు ఎలావుంది?" రాగానే అడిగాడు.

"షీ యీజ్ ఆల్‌రైట్ రాజూ. కులకర్ణిగారికి ఆమె



విషయంకూడా తెలియచేశాం. శిక్ష తప్పకపోయినా- చేతనయినంత సాయంచేద్దామని అన్నారు. ఇక షాడో బిజినెస్ పూర్తి అయితే, మనల్ని గూటికి చేరుకోమని చెప్పారు" అని వెల్లడించాడు శ్రీకర్.

లోపలినుంచి గర్జనలాంటి మాటలు వినరావటంతో అటు చూశారు అందరూ.

"షాడో! షాడో!! షాడో!!! వేరీజ్ దట్ బగ్గర్? వందమందికి పైగా దొంగల్ని బంధించాం. ఇంత గొడవ చేసి పోయిన డబ్బును స్వాధీన పరుచుకున్నాం. అయినా ఆ షాడోని పట్టుకోలేకపోయాం. ఇన్సల్ట్. గ్రేట్ ఇన్సల్ట్" అని క్రింది అధికారుల మీద అరుస్తున్నాడు పోలీస్ కమీషనర్-

షాడో కేపి చూసి మృదువుగా నవ్వింది బిందు! ఆమెతో జతకలిపారు మిగిలిన వారందరూ.

—:శుభం:—